ప్రజాశక్తి

మంగళవారం 5 సెప్టెంబర్ 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

అధిక ధరలు, భారాలపై

నిరసన గళం

- సిపిఎం ధర్నాలతో దద్దరిల్లిన తహశీల్దారు కార్యాలయాలు
- సమర భేరికి తరలి వచ్చిన కార్మికులు, ప్రజలు
- విజయవాడలో వినూత్న ప్రదర్శనలు

విజయవాడలో వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నేతలు బాబూరావు, డివి.కృష్ణ, కాశీనాథ్ తదితరులు, గన్నవరంలో మాట్లాడుతున్న సిపిఎం నేత వై.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - విజయవాడ, కృష్ణా ప్రతినిధి : అధిక ధరలు అదుపు చేయాలని, నిరుద్యోగాన్ని అరికట్టాలని, విద్యుత్ భారాలు రద్దు చేయాలని దేశవ్యాప్త పిలుపు మేరకు సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన 'సమరభేరి'లో భాగంగా సోమవారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో ధర్నాలు నిర్వహించారు. ఆయా జిల్లాల్లోని తహశీల్దారు కార్యాలయాలు, ప్రధాన సెంటర్లు సిపిఎం ధర్నాలతో దద్దరిల్లాయి. ఆటో, ముఠా, భవన నిర్మాణ కార్మికులు, హాకర్లు తదితర రంగాలకు చెందిన కార్మికులు, పార్టీ శ్రేణులతోపాటు వందలాదిగా తరలి వచ్చి ప్రజలు పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, రూ.400లకే గ్యాస్ ఇవ్వాలని, ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా కందిపప్పు, నూనె, ఇతర నిత్యావసర సరుకులు ఇవ్వాలని, పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రించాలని ఆందోళనకారులు చేసిన నినాదాలు మారుమోగాయి. అనంతరం తహశీల్దారు కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించారు.

విజయవాడలో ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన ధర్నాలో ప్రజలపై పడుతున్న భారాలను వినూత్న రీతిలో ప్రదర్శించారు. విచిత్ర వేషధారణలు, డిమాండ్లతో కూడిన నినాదాలు, ధరల తీవ్రత, సామాన్య

(మిగతా 6లో)

మచిలీపట్నం నూతన మేయర్‌గా

చిటికెన వెంకటేశ్వరమ్మ ఎన్నిక

చిటికెన వెంకటేశ్వరమ్మను అభినందిస్తున్న ఎంఎల్ఎ పేర్ని, కలెక్టర్ రాజాబాబు తదితరులు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం నగర పాలక సంస్థ మేయర్‌గా చిటికెన వెంకటేశ్వరమ్మ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. మేయర్ అభ్యర్థిగా 43వ డివిజన్ కార్పొరేటర్ చిటికెన వెంకటేశ్వరమ్మ పేరును పూర్వపు మేయర్, 23వ డివిజన్ కార్పొరేటర్ మోకా వెంకటేశ్వరమ్మ ప్రతిపాదించారు. 12వ డివిజన్ కార్పొరేటర్, పూర్వపు డిప్యూటీ మేయర్ తంటిపూడి కవిత బలపరిచారు. సభ్యులంతా ఆమోదం తెలిపారు. దీంతో రెండో మేయర్‌గా చిటికెన వెంకటేశ్వరమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించిన కలెక్టర్ కె.రాజాబాబు ప్రకటించారు. అనంతరం ఆమెతో ప్రమాణ స్వీకారం చేశారు. నూతన మేయర్‌కు ఆయన పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ముందుగా ఊరేగింపు ఆమె ఊరేగింపుగా వచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మచిలీపట్నం శాసనసభ్యులు, వైసిపి కృష్ణాజిల్లా అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్య (నాని) పాల్గొని నూతన మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేయర్ పదవిని హోదాగా, అధికారంగా భావించక, ప్రజలకు సేవ చేసేందుకు ఒక సదవకాశంగా భావించాలని సూచించారు. మేయర్ గా మంచి పాలనతో మచిలీపట్నం నగరపాలక సంస్థ చరిత్రలో నిలిచిపోవాలని ఆకాంక్షించారు. మొదటి మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ గత పాలనతో పోటీ పడి పని చేసి ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్ పర్సన్ బొర్రా నాగ వెంకట దుర్గా భవాని విఠల్, పూర్వపు డిప్యూటీ మేయర్లు లంకా సూరిబాబు, తంటిపూడి కవిత, ప్రస్తుత డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సిలార్ దాదా, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ షేక్ ముస్తఫా (ఆచ్చాబా), వైస్ చైర్మన్ తోట సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ జి చంద్రయ్య, యువ నాయకుడు పేర్ని కష్ణమూర్తి (కిట్టూ), జనసేన పార్టీ 4వ డివిజన్ కార్పొరేటర్, వినిశెట్టి ఛాయాదేవి, పలువురు అధికార పార్టీ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు

ప్రజాశక్తి - విజయవాడ : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయుల దినోత్సవ సందర్భంగా జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి పురస్కారాలను అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ బందర్‌రోడ్డు రాఘవయ్య పార్కు సమీపంలో గల మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం ఉదయం 10 గంటలకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉపాధ్యాయుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కండి : మేయర్, కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : ప్రతి జీవికీ జీవనాధారమైన ప్రకతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. పర్యావరణ పరిరక్షణా చర్యలలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ వారి సూచనల ప్రకారం- విజయవాడ నగరపాలక సంస్థ స్వచ్ఛమైన గాలి, నీలి ఆకాశం లక్ష్యంగా ఈనెల 7న నాలుగో ఇంటర్నేషనల్ డే ఆఫ్ క్లీన్ ఎయిర్ బ్లూ స్కై సందర్భంగా సోమవారం విఎంసి కార్యాలయంలో వారు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రబమంలో డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీ శైలజా రెడ్డి, ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, 43వ డివిజన్ కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. పి.రత్నావళి పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న మహారాష్ట్ర ఉప లోకాయుక్త

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను మహారాష్ట్ర రాష్ట్ర ఉప లోకాయుక్త సంజయ్ భాటియా దంపతులు సోమవారం శ్రీ అమ్మవారి దర్శనార్థం ఆలయానికి విచ్చేశారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు.

చంద్ర కోటేశ్వరరావు కుటుంబ సభ్యులకు ఎంఎల్‌ఎ పరామర్శ

ప్రజాశక్తి- నందిగామ : చంద్ర కోటేశ్వరరావు కుటుంబ సభ్యులను నందిగామ ఎంఎల్‌ఎ మొండితోక జగన్ మోహన్ రావు సోమవారం పరామర్శించారు. నందిగామ పట్టణంలోని ఆర్.యస్.గార్డెన్స్ లో 10 వ వార్డుకు చెందిన చంద్ర కోటేశ్వరరావు సంస్మరణ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సాగు పట్టాలు ఇవ్వాలని దళిత రైతుల ఆందోళన

ప్రజాశక్తి - గంపలగూడెం : అనుములంకలో దశాబ్దాల కాలంగా సాగు చేస్తున్న భూములకు సాగుపట్టాలివ్వాలని గ్రామానికి చెందిన దళిత రైతులు ఆందోళన చేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ఈ ఆందోళన మండల సిపిఎం నాయకులు మద్ది రెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 18 ఎకరాల భూమిని 28 మంది రైతులు ఏళ్ల తరబడి సాగు చేస్తున్నట్లు తెలిపారు. పలుమార్లు తహశీల్దార్‌కు విన్నవించినా ఫలితం లేకపోవడంతో స్పందనలో అర్జీ చేస్తున్నట్లు వెంకటరెడ్డి వివరించారు.

స్పందనలో 4 అర్జీలు

ప్రజాశక్తి - గంపలగూడెం : సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో4 అర్జీలు వచ్చినట్లు ఎంపిడిఒ వై.పిరెడ్డి తెలిపారు. గంపలగూడెం గ్రామానికి చెందిన వెనిగళ్ళ రామారావు 345 సర్వే నెంబర్‌లో తన భూమికి పట్టాదారు పాస్ పుస్తకం కావాలని, సుబ్బాల గ్రామానికి చెందిన చిలక బుజ్జి తమకు చెందిన వాలంటీర్ అనేక విధాలుగా ఇబ్బందులు పెడుతున్నాడని, అనుములంక గ్రామం నుండి దళిత రైతులు సాగుభూమికి పట్టాలివ్వాలని తదితర అర్జీలు వచ్చినట్లు ఎంపిడిఒ వివరించారు.

టైరు మీదపడి బాలుడు మృతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి పారిశ్రామిక వాడలో ప్రమాదవ శాత్తు రెండు సంవత్సరాల బాలుడు మృతి చెందాడు. ఐడిఎలోని పోస్ట్ ఆఫీస్ సందులో ఉన్న సేఫ్ ఇండస్ట్రీ కంపెనీలో ట్రాక్టర్‌కు సంబంధించి స్పేర్ పార్టు తయారు చేస్తుంటారు. అక్కడ వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న పొట్ట జోజి కుమారుడు ఇస్సాకు (2) కంపెనీలో నిలబెట్టి ఉన్న ట్రాక్టర్ టైర్లలో నుంచి అటు ఇటు వెళుతూ ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు టైరు మీద పడి అక్కడికక్కడే మృతిచెందాడు. ఆంధ్ర హాస్పటల్‌కు తరలించగా అప్పటికే బాలుడు మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు విచారణ చేస్తున్నారు. బాలుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

దుర్గమ్మ హుండీ ఆదాయం రూ.3.12 కోట్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్దానము, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానం మహామండపం ఆరవ అంతస్తులో సోమవారం హుండీల లెక్కింపు కార్యక్రమం జరిగింది. 19 రోజులకు నగదు: రూ.3,12,45,632లు, బంగారం: 800 గ్రాములు, వెండి: 6 కేజీల 600 గ్రాములు భక్తులు కానుకల రూపంలో హుండీ ద్వారా సమర్పించుకున్నారు. విదేశీ కరెన్సీ రూపంలో యుఎస్ఎ - 715 డాలర్లు, కెనెడా - 210 డాలర్లు, ఆస్ట్రేలియా - 225 డాలర్లు, సింగపూర్ - 120 డాలర్లు, చైనా - 1000 యువాన్లు, ఇంగ్లాండ్ - 10 పౌండ్లు, మలేషియా- 23 రింగెట్లు, ఒమాన్ - 2.5 రియాల్, క్వతార్ - 142 రియాల్, స్వీడెన్ - 120 క్రౌనార్, యుఎఇ - 285 దిర్హామ్స్, కువైట్ - 1.75 దినార్లు, సౌదీ - 1 రియాల్‌లను వివిద దేశాల విదేశీ భక్తులు తమ కానుకులను సమర్పించారు. ఆన్‌లైన్ ఈ-హుండీ ద్వారా రూ.1,07,275లు విరాళంగా భక్తులు చెల్లించుకొన్నారు.

నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

సదస్సులో మాట్లాడుతున్న డివైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న

ప్రజాశక్తి - తిరువూరు : నిరుద్యోగ సమస్యలు - ప్రభుత్వ విధానాలు అనే అంశంపై తిరువూరులోని శ్రీవాహిని ఇంజనీ రింగ్ కళాశాలలో సోమవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా (డివైఎఫ్ఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రామన్న మాట్లాడుతూ తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీ పోస్టులను, గ్రుప్ 1,2 ల్లో ఖాళీలుగా ఉన్న రెండు వేల పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు జాబ్ క్యా లెండర్ ప్రకటించకపోతే ఆందోళనలు ఉధతం చేస్తా మని హెచ్చరించారు. గత 8 ఏళ్లుగా ఏఇ, ఏఇఇ పోస్టులను భర్తీ చేయడం లేదని విమర్శించారు. యువ తను మోసం చేయడంలో, ఇచ్చిన హామీలను అమలు విషయంలో అటు మోడీ, ఇటు జగన్మోహన్ రెడ్డి ఇద్దరూ తోడు దొంగలుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పాలకులకు నిరుద్యోగుల పట్ల సరైన విధానాలు లేకపో వడం వల్లే ఈరోజు భారీగా నిరుద్యోగం పెరిగిపోయిం దని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో 10 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని. ఒక రైల్వేలోనే ఆరు లక్షలు, ఆర్మీలో లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. నాలుగు సంవత్సరాలు గడిచినా ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వలేదని రోజురోజుకి విద్యార్థులు పెరుగుతున్న ఉపాధ్యాయ పోస్టులో భర్తీ లేకుండా చదువులు ఏ విధంగా ముందుకు సాగుతా యని ప్రశ్నించారు. కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఖాళీలన్నింటినీ నింపాలని ఉద్యోగం, ఉపాధి చూపించే వరకు నిరుద్యోగ భతి ఇవ్వాలని ఇది బిక్ష కాదు హక్కుగా మార్చాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ముందు నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు బలగాని వెంకటేశ్వరరావు, సిహెచ్.సత్యనారాయణ, మద్దతుగా వ్యాసంగా నాయకులు ఎన్. సిహెచ్ సుప్రజ, ఎస్ వెంక టేశ్వర్లు ఆకుల రవి తదితరులు పాల్గొన్నారు.

నష్ట పరిహారం చెల్లించాలని వినతి

ప్రజాశక్తి- నందిగామ : చెరువుకొమ్ముపాలెం, పెద్దవరం గ్రామాలకు సంబంధించిన గట్టు భూములు సాగుచేసుకుంటున్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని టిడిపి నందిగామ మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి డిమాండ్ చేశారు. సోమవారం నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో నందిగామ ఆర్‌డిఒ ఎ.రవీంద్ర రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నందిగామ మండల టిడిపి అధ్యక్షులు వీరంకి వీరాస్వామిన్ మాట్లాడుతూ గత ఐదు ఆరు దశాబ్దాలుగా చెరుకుమ్ముపాలెం, పెద్దవరం గ్రామాలకు చెందిన పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన రైతులు గట్టు భూములను సాగు చేసుకుంటున్నారని తెలిపారు. కొంతమంది రైతులు జమీందారీ దగ్గర రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, కొంతమంది అగ్రిమెంట్ చేసుకున్నారని మరి కొంతమంది పెద్దల సమక్షంలో మాట్లాడి నాది ఎకరం లేదా నాది ఈ రెండు ఎకరాలు అని మాట్లాడుకొని సాగు చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దవరం, చేరుకొమ్ముపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ దొంగల అరెస్టు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సెల్‌ఫోన్ దొంగిలించిన ఇరువురు వ్యక్తులను వన్‌టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకుని, కేసు నమోదుచేసి సోమవారం అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పిడుగురాళ్ళకు చెందిన కొత్తమాసు ఈశ్వర మోహన్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రథం సెంటర్ వద్ద అమ్మవారి దర్శనం కోసం గత నెల 27వ తేదీ వచ్చారు. అదే రోజు రాత్రి 11.30 గంటలకు ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి తన సెల్‌పోన్‌ను స్నాచింగ్ చేసుకొని వెళ్ళినట్లు బాధితుడు ఈశ్వర మోహన్ వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు క్రైమ్ ఎస్ఐ కె. రఘునాథ్, సిబ్బంది కలిసి విచారణ చేపట్టి వించిపేటకు చెందిన సయ్యద్ ఇర్షాద్, షేక్ సిద్ధిక్‌లను యువకులను అదుపులోకి తీసుకుని ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. క్రైం ఎస్ఐ కె.రఘునాథ్ అరెస్టు చేసి వారి వద్ద రూ.30 వేల విలువైన సెల్‌ఫోన్‌లను రికవరీ చేసి కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారు.

కొండముచ్చులు పట్టివేత

ప్రజాశక్తి వత్సవాయి : మండలంలోని ఇందుగుపల్లి గ్రామంలో విచ్చలవిడిగా తిరుగుతున్న కొండముచ్చుల వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కాలంలో కొండముచ్చులు చేసిన దాడిలో ఒక వ్యక్తి మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను ఇటీవల కాలంలో పరామర్శించి గ్రామంలో విచ్చలవిడిగా తిరుగుతున్న కొండముచ్చులను పట్టిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం కొండముచ్చులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సుమారు 20 కొండముచ్చులు వలలో చిక్కుకున్నాయి.

ఉన్నత లక్ష్యాలను సాకారం చేసుకోవాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించేందుకు పాటుపడాలని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ పాలకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు చలవాది మల్లికార్జునరావు, పి.లక్ష్మణస్వామి అన్నారు. ఆ కళాశాలలో బీటెక్ మొదటి ఏడాది విద్యార్థుల విద్యా సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకొని, విద్యార్థులకు వారి తల్లిదండ్రులతో అవగాహనా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జునరావు, లక్ష్మణస్వామి, కళాశాల కోశాధికారి కే వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సుమారు శతాబ్దం నుంచి విద్యారంగంలో సేవలందిస్తున్న ఎస్‌కెపివివి హిందూహైస్కూల్స్ కమిటీ ఆధ్వర్యంలో తమ విద్యాసంస్థ కొనసాగుతోందన్నారు.

ఆశీలు వసూలుపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి పురపాలక తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్లకు కొండపల్లి మున్సిపల్ కమిషనర్ ఆశీలు వసూలు చేయడంపై ఫిర్యాదు చేశారు. అనంతరం టిడిపి కౌన్సిలర్లు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో మార్చి 27న కలెక్టర్, సబ్ కలెక్టర్, కమిషనర్ అండ్ డైరెక్టరేట్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ మంగళగిరి వారికి కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని చిరు వ్యాపారుల పైన, ఇసుక - ఇటుక - కంకర - బూడిద వంటి భవన నిర్మాణ సామాగ్రి రవాణా చేసే వాహనాలపైన, ప్రచారీ దుకాణాలకు నిత్యావసర వస్తువులు తీసుకువచ్చే చిన్న చిన్న బండ్లపైన శిస్తు వసూలు చేయడంపై ఆశీలు వసూలు చేయవద్దని అధికారులకు ఫిర్యాదు చేశారు. పేద వర్గాలపై భారం వెయ్యవద్దని చేసిన విజ్ఞప్తికి స్పందించిన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆశీలు వసూలు చేయడం నిలిపివేశారు. కానీ ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ ఎవరికీ తెలియజేయకుండా ఐదు నెలల తర్వాత చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ అదే టెండర్ (అర్హత కోల్పోయిన) ప్రక్రియను కొనసాగిస్తూ సెప్టెంబరు 1వ తేదీ నుంచి తిరిగి నిర్బంధంగా ఆశీలు వసూలు చేయించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అశీళ్ళ అక్రమ వసూళ్ళపై తక్షణమే తగు చర్యలు తీసుకొని నిలిపివేయవలసిందిగా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి పురపాలక చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు వైస్ చైర్మన్ అభ్యర్థి చుట్టుకుదురు శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ అభ్యర్థి కరిమికొండ శ్రీలక్ష్మి, మైల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న టిడిపి కౌన్సిలర్లు

అన్నదానాని పరిశీలిస్తున్న సామినేని ఉదయభాను

టిటిడి పాలక మండలి సభ్యునిగా సామినేని ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పాలకమండలి సభ్యులుగా ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం తిరుమలలోని మాతశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద వితరణ కేంద్రాన్ని పరిశీలించారు. అన్న ప్రసాదం స్వీకరించడానికి వచ్చిన భక్తులతో మాట్లాడుతూ అన్నప్రసాదాన్ని ఎవరు వధా చేయకుండా స్వీకరించాలని సూచించారు.

నేత్రదానం మహాదానం

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : ఆగస్టు 25వ తేదీ నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకు నేత్రదాన పక్షోత్సవాలు సందర్భంగా గొల్లపూడి పరిధిలోగల లంబాడి పేటలోని సాయి శ్రీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులతో నేత్రదాన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ధనలక్ష్మి ప్రసన్న కొత్తపేట ఎస్సై, బోను జయమ్మ ఎక్స్ ఏపీపీ జనరల్ సెక్రెటరీ, బెజవాడ బార్ అసోసియేషన్ నగుళ్ళ నాంచారయ్య, జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఎబిసిడి ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ న్యాయవాది ఆవుల వెంకట్రావు, ఈ ర్యాలీని ఉద్దేశించి నేత్రదానం చేయడం వల్ల అంధులకు, చూపు ప్రసాదించొచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బాదినేని రాము మాట్లాడారు. ఈ ర్యాలీలో సుమారు 200 మంది విద్యార్థులతో గాంధీ బొమ్మ నుండి మిల్క్ ప్రాజెక్టు వరకు ఈ ర్యాలీ కొనసాగింది.

సుజనా చౌదరి పర్యటన

ప్రజాశక్తి - వీరులపాడు : వీరులుపాడు మండలం పోన్నవరంలో కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి పర్యటించారు. బిజెపి చేపట్టిన నా భూమి నా దేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సందేశం మేరకు మనభూమి మన దేశం అనే నినాదంతో స్వతంత్ర సమరయోధులను గుర్తు పెట్టుకునేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలు లేనిది దేశం లేదని గ్రామ రాజ్యమే స్వరాజ్యమని స్వతంత్రం వచ్చి 100 సంవత్సరాలు వచ్చే నాటికి మన భారతదేశం అత్యున్నతంగా ఉండాలని నరేంద్ర మోడీ అనేక పథకాలు తీసుకొచ్చారన్నారు. వచ్చే ఎన్నికల్లో విజయవాడ ఎంపిగా పోటీ చేస్తారా అని అడిగిన ప్రశ్నకు రాజకీయాలు ఇప్పుడు మాట్లాడను అంటూ సమాధానమిచ్చారు.

పనుల పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని పెద్ద మజీద్‌కు ఆనుకుని ఉన్న డ్రైనేజ్, కల్వర్ట్ పనులను సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ రంగాపురం రాఘవేంద్ర పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా కాలం నుండి ఉన్న ఈ సమస్యను స్థానిక ప్రజల కోరిన మేరకు సుమారు10 లక్షల రూపాయల వ్యయంతో పురపాలక సంఘ నిధుల ఖర్చుతో ఈ డ్రైన్, కల్వర్ట్ నిర్మాణ పనులు చేపట్టినట్లుగా తెలిపారు. శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ఆలోచనలను అనుసరించి పట్టణంలో అవసరమైన ప్రదేశాలను గుర్తించి నూతన పైప్ లైన్లు ఏర్పాటు, డ్రైనేజి వ్యవస్థ మెరుగు పరుచుటకు, రోడ్ల నిర్మాణ పనులు మొదలగు అభివద్ది పనులకు శ్రీకారం చూడుతున్నట్లుగా తెలిపారు.

గన్నవరం జాతీయ రహదారి

రోడ్డు పనుల్లో నాణ్యతా లోపం

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరంలో ఒకవైపు జాతీయ రహదారిపై ఒక లేయర్ రోడ్డును తొలగిస్తూ ఉండగా.. మరోవైపు తారు రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం వల్ల రోడ్డు వేసిన మూడు రోజులకే గుంతలు పడిపోతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇంత డొల్లతనంగా రోడ్డు వేయడమేమిటిని ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. రోడ్డు నిర్మాణం సమయంలో జాతీయ రహదారి ఇంజనీరింగ్ అధికారులు గానీ సిబ్బంది గానీ ఎవ్వరు ఉండడం లేదు. దీంతో నాసిరకంగా రోడ్డు నిర్మాణం చేస్తున్నారని విమర్శ ఉంది. విమానాశ్రయం ఎదుట నుంచి దుర్గాపురం మీదగా గన్నవరం కొత్తపేట వరకు రోడ్డు నిర్మాణం చేశారు. అయితే వేసిన మూడు రోజులకే రోడ్డు కంగిపోయినట్టుగా లేచిపోవడం, గుంతలు పడటం జరుగుతోంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డుపై గోతులు పడే పరిస్థితి వచ్చింది. తారు రోడ్డు నిర్మాణంలో నాణ్యత లేదని ప్రజాప్రతినిధులు బల్లగుద్ది చెప్తున్నారు. కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న రోడ్డు విషయంలో కాంట్రాక్టర్ ఈ విధంగా వ్యవహరించడం పట్ల ప్రజలు విస్మయానికి గురవుతున్నారు. ఇది ఎలా ఉండగా రోడ్డుపై తొలగించిన కంకర్ డస్ట్ ను సిబ్బంది దొడ్డి దారిన అమ్మేసుకుని జేబులు నింపుకుంటున్నారు. లారీ పదివేల రూపాయలు వసూలు చేస్తున్నారని, ట్రాక్టర్ రూ.2 వేలు తీసుకుంటున్నారని చెబుతున్నారు. రోడ్డుపై తొలగించిన డస్టును ప్రజాప్రయోజనాలకు, ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైతే వినియోగించాల్సి ఉంది. అదేమీ లేకుండా కాంట్రాక్టర్కు తెలియకుండా రాత్రికి రాత్రే సిబ్బంది దొడ్డిదారిన డస్టును వెంచర్లలో రోడ్లు వేయడానికి విక్రయించి జేబులు నింపుకుంటున్నారు. నిజం చెప్పాలంటే గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రికి రెండు లారీల డస్ట్ పోయమని ప్రజాప్రతినిధులు చెప్పిన సిబ్బంది పట్టించుకోవడం లేదు. సొమ్ము కొడితేనే డస్ట్ ఇస్తామని అంటున్నారు. ఇది ఎలాగుంటే దుస్ట్ తొలగించిన రోడ్డుపై వాహనాలు వెళ్లడంతో విపరీతంగా దుమ్ము ధూళి లెగిసి జనం కళ్ల లో పడుతుంది. వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డును శుభ్రం చేయాల్సిన బాధ్యత కాంట్రాక్టర్ పై ఉన్న పట్టించుకోవడంలేదని ప్రజలు అంటున్నారు. రోడ్డు వేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి డబ్బులు తీసుకుంటున్న కాంట్రాక్టర్, డస్ట్ విక్రయించి లక్షల్లో సంపాదిస్తున్న పరిస్థితి ఇక్కడ కనిపిస్తుంది. ఈ విషయమై కొంతమంది గన్నవరం నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధికి ఫిర్యాదు చేసినట్లుగా తెలిసింది. ఇప్పటికైనా జాతీయ రహదారి అధికారులు రంగంలోకి దిగి ఈ అవినీతిని తేల్చాలని కోరుతున్నారు.

కమిషనర్‌కు మురళీకృష్ణకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆక్రమణలపై ఫిర్యాదు

ప్రజాశక్తి-గుడివాడ: ఆర్డీవో కార్యాలయం ముందు ఖాళీ స్థలం ఆక్రమణకు గురైందని గుడివాడ కార్మిక కర్షక సంఘం మున్సిపల్ కమిషనర్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. గత 40 సంవత్సరాలుగా కార్మిక కర్షక సమస్యలు ప్రభుత్వ అధికారులకు విన్నవించుకోవడానికి నిరసనలు తెలుపుకోవడానికి స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు మున్సిపల్ స్థలాన్ని సద్వినియోగం చేసుకుంటున్నామని ప్రస్తుతం ఆ స్థలంలో ఎవరు అగాత వ్యక్తి పెద్ద ఇనుప బండిని ఏర్పాటు చేశారని ఈ విషయంపై కార్మిక కర్షక సంఘాల వారికి న్యాయం చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుడివాడ తహసిల్దారుకు, ఆర్డిఓకి, మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆర్ సి పి రెడ్డి, ప్రభుదాస్, సమీర్ , యెషయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మోపర్రులో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి-పెదపారుపూడి: మోపర్రులో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తిరిగి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, ఉజ్జినేని చంద్రశేఖర్ (బుజ్జి), కలపాల కిషోర్ పాల్గొన్నారు.

లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృక్ష శాస్త్రం (బోటనీ) సబ్జెక్టు బోధించుటకు గెస్ట్ లెక్చరర్ పోస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ దుర్గా రమేష్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పీజీలో సంబంధిత సబ్జెక్టులో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు అన్నారు. ఈ నెల 6వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 8వ తేదీన ఉదయం 10 గంటలకు కళాశాలలో హాజరుకావాలని హాజరైన వారికి డెమో క్లాసు ఉంటుందని చెప్పారు.

సమస్యల పరిష్కారానికి టిడిపి వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ పంచాయతీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ ఎల్ వి ఎస్ రామకష్ణకు స్పందన కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. పంచాయతీ పరిధిలోని అన్ని వార్డులలో డ్రైనేజీ సమస్య అస్తవ్యస్తంగా ఉన్నదని చిన్నపాటి వర్షానికి రోడ్లన్నీ జలమయం అయిపోతున్నాయి అన్నారు దీనితో దోమల విపరీతంగా పెరిగిపోయి అంటూ వ్యాధులు ప్రగులుతున్నాయని రాత్రి వేళల్లో కరెంటు కోతతో దోమల బెడద విపరీతం అవడంతో పాటు వాటి నివారణకు పంచాయతీ వారు ఎటువంటి చర్య తీసుకోవడం లేదన్నారు అందువల్ల ప్రభుత్వం అధికారులు తక్షణమే స్పందించి అవనిగడ్డ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, బండే రాఘవ, లుక్కా పిచ్చయ్య, మొగల్ మురాద్, ఎలవర్తి చిన్న, రేపల్లె మాధవ తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలకు అధిక ప్రాధాన్యత : కలెక్టర్

అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): స్పందన అర్జీలకు అత్యధిక ప్రాధాన్యత నిచ్చి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, ఆర్డిఓ ఐ కిషోర్లతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి పలు ప్రాంతాల ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు వివిధ ప్రాంతాల నుండి ఎంతో శ్రమకోర్చి వ్యయప్రయాసలతో జిల్లా కేంద్రానికి వస్తున్నారని స్పందన అర్జీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి సానుకూలంగా పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా కోర్టు కేసుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండి సకాలంలో కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని సూచించారు. ముఖ్యంగా పంచాయతీరాజ్, రెవెన్యూ, పురపాలక శాఖల్లో కోర్టు ధిక్కరణ కేసులు వచ్చి కలెక్టర్ కోర్టుకు హాజరుకమ్మని ఆదేశాలు రావడం సరైనది కాదన్నారు. ఇకపై ఎవరు కూడా కోర్టు కేసుల పట్ల నిర్లక్ష్యంగా ఉండకుండా ఎప్పటికప్పుడు ప్రభుత్వ న్యాయవాదులతో సంప్రదించి కౌంటర్లను సకాలంలో దాఖలు చేయాలని, లేని పక్షంలో బాధ్యులైన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్డీవోలు, తహసిల్దార్లు రెవెన్యూ శాఖ పరిధిలో మ్యుటేషన్లు త్వరగా పూర్తి చేయాలన్నారు. రి సర్వే కార్యక్రమాన్ని త్వరగా పూర్తిచేసి సరిహద్దు రాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 8 వ తేదీన అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకొని రూపొందించిన గోడపత్రాన్నికలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారుల పాల్గొన్నారు.

బస్‌పాస్‌లు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి: ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ సేవలు ప్రశంసనీయమని అవనిగడ్డ ఆర్టీసీ డిపో మేనేజర్ కే.హనుమంతరావు అన్నారు. పురిటిగడ్డ ఐవీఎం కార్యాలయంలో మండల పరిధిలోని చల్లపల్లి, పురిటిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, నాగార్జున పబ్లిక్ స్కూల్, మదర్ థెరిస్సా స్కూళ్లల్లో వెయ్యి మంది విద్యార్థులకు ఐవీఎం సురేష్ ఆర్థిక సహాయం రూ.60 వేలతో ఉచిత బస్ పాసులు సోమవారం అందచేశారు. వేములపల్లి సురేష్ మాట్లాడుతూ ఐవీఎం సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ప్రతి ఏటా విద్యా సహాయం చేస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులకు బస్ పాసులకు ఆర్థిక సహాయం అందించాలని అవనిగడ్డ ఆర్టీసీ డిపో మేనేజర్ హనుమంతరావు కోరిన మీదట రూ.60 వేలు ఆర్థిక సహాయం అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు పద్మనాభరావు, కేబీఎన్ శర్మ, ఆంద్రూ గోమ్స్, ప్రశాంతి గోమ్స్, దోనేపూడి మురళీకృష్ణ పాల్గొన్నారు.

బిజెపి విధానాలతో మహిళా హక్కులకు భంగం

రాజేశ్వరమ్మ వర్ధంతి సభలో స్వరూపరాణి

ప్రజాశక్తి-ఉయ్యూరు: భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ,15 అంశాలను నిర్వీర్యం చేస్తున్నారని, మహిళల హక్కులకు భంగం వాటిల్లే విధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఐద్వా రాష్ట్ర కమిటీ నాయకులు కె.స్వరూపరాణి అన్నారు. సోమవారం ఉయ్యూరులోని నాగళ్ల రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ మహిళా నేత నాగళ్ల రాజేశ్వరమ్మ ఏడో వర్థంతి సభ నిర్వహించారు. సభలో స్వరూపరాణి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను యధాతథంగా అమలు చేయకుండా మతోన్మాద బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ భావజాలంతో సొంత ఎజెండాను మహిళలు, ప్రజలపై బలవంతంగా రుద్దుతోందన్నారు. 1937 దశకంలోనే కృష్ణాజిల్లా వ్యాప్తంగా మహిళల హక్కుల కోసం రాజేశ్వరమ్మ పోరాడారన్నారు. మూఢాచారాలు, సాంఘిక బహిష్కరణకు వ్యతిరేకంగా ఉద్యమించార్నఆ్నరు. తొలుత రాజేశ్వరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి వీరమాచనేని జ్యోతి, ఉపాధ్యక్షురాలు బి.కీర్తి, యార్లగడ్డ జోయ, పిన్నమనేని విజయ, మాధవి, కె.వాణి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.శివనాగేంద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పవన్‌కుమార్, సభ్యులు ఎ.తిరుపతిరావు, రైతు సంఘం నాయకులు అన్ని సుబ్బారావు, సిపిఎం పట్టణ కార్యదర్శి బి.రాజేష్, నెమ్మాది నాగమణి, ప్రశాంతి, సునీత,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న స్వరూపరాణి

అక్రమ సస్పెన్షన్ రద్దు చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ ఎస్పీఎస్ మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు టిఎంవి రాణిపై అక్రమ సస్పెన్షన్‌ను వెంటనే రద్దు చేయాలని యుటిఎఫ్ గుడివాడ ప్రాంతీయ కార్యాలయం ఇంచార్జ్, జిల్లా గౌరవాధ్యక్షులు నీలం ప్రభాకర్ డిమాండ్ చేశారు. సోమవారం గుడివాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్పిఎస్ మున్సిపల్ హైస్కూల్లో విద్యార్థులతో వంట పాత్రలు మోయించారని, మూత్రశాలలు శుభ్రం చేయించారని కొన్ని వీడియోలు వైరల్ కావడం జరిగిందని, దీనిపై మూడు రోజుల క్రితం ఆంధ్రజ్యోతి దినపత్రికలో వార్త రావడంతో వీటి ఆధారంగా ఆర్‌జెడి ఎస్పిఎస్ ప్రధానోపాధ్యాయిని రాణిపై సస్పెన్షన్ ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ఇవన్నీ పాత వీడియోలు, ఫోటోలని, నాడునేడు కార్యక్రమంలోని పనులే అందుకు సాక్ష్యమన్నారు. తల్లిదండ్రుల నుండి గాని విద్యార్థుల నుండి గాని ఎటువంటి ఫిర్యాదు లేదని, ఎలాంటి విచారణ జరపకుండా హెచ్‌ఎంను సస్పెండ్ చేయడం సమంజసం కాదన్నారు. సస్పెన్షన్ను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కె.సతీష్‌కుమార్, అధ్యక్షులు కె.చంద్రశేఖర్, గౌరవాధ్యక్షులు ఈ.వెంకటేశ్వరావు, సహాధ్యక్షులు ఎండి హుస్సేన్ పాషా, కార్యదర్శులు రాజేష్, వేణు ప్రతాప్, జిల్లా కౌన్సిలర్లు అమ్మన బాబు, మీరా హుస్సేన్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ సీట్లలో బిసిలకు న్యాయం చేయాలి : టిడిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): మెడికల్ సీట్లలో విద్యార్థులకు న్యాయం చేయకపోతే ముఖ్యమంత్రి ఇంటిని దిగ్బంధించేందుకు వెనుకాడబోమని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మెడికల్ సీట్లలో బీసీలకు జరుగుతున్న అన్యాయన్ని నిరసిస్తూ తెదేపా బీసీ విభాగం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. తొలుత కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం రవీంద్ర మాట్లాడుతూ మెడికల్ సీట్లలో ఎ, బి, సి కేటగిరి పేరుతో సీట్లను అక్రమంగా అమ్ముకుంటున్నారని ఆరోపించారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో ఒక అరాచక పాలనకు నాంది పలికి బీసీలకు అణగ దొక్కుతున్నారన్నారు. గతంలో మెడికల్ సీట్లో ఉన్న విధానాన్ని మార్చి పూర్తిగా సీట్లను అమ్ముకునే పరిస్థితి తీసుకొచ్చారన్నారు. డబ్బులు ఉన్నవారే మెడికల్ పిజిని చదువుకునే విధంగా తయారు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి, జి.సత్యనారాయణ, బత్తిన దాసు, గోకుల్ శివ, కాగిత గోపాల్‌రావు, బత్తిన నాగరాజు, రామదేని వేణు, సలీం, పిన్నింటి అయ్యప్ప, వన రాజు, రాయన శివ తదితరులు పాల్గొన్నారు.

ఎంపి కేశినేనికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

రైల్వే కాంట్రాక్ట్ కార్మికులను
పనిలోకి తీసుకోవాలని ఎంపి కేశినేనికి వినతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ రైల్వే స్టేషన్లో రక్షక్, పద్మావతి కాంట్రాక్ట్ సంస్థలు అక్రమంగా, అన్యాయంగా పనుల నుండి ఆపేసిన కాంట్రాక్ట్ కార్మికులను రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి పనిలో పెట్టించేలా కషి చేయాలని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని)కి సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆయన కార్యాలయంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా సిఐటియు అధ్యక్షులు ఏ.వెంకటేశ్వరరావు, రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర అధ్యక్ష, కార్యదర్శులు వై.ఆదిలక్ష్మి, ఇవి నారాయణలు కలిసి వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్టర్లు కార్మికులను పని నుండి నిలుపుదల చేసి రెండు నెలలు కావస్తోందని, పనిలోకి తీసుకోవాలని కోరుతూ ప్రతిరోజు కార్మికులు నిరసన కార్యక్రమాలు చేస్తూనే ఉన్నారని, గతంలో ఈ విషయాన్ని తమను కలిసి ఈ విషయం మీ దృష్టికి తీసుకువచ్చినట్లు సిఐటియు నాయకులు కేశినేనికి తెలిపారు. వాస్తవానికి రైల్వే పరిధిలో క్లీనింగ్ మరియు మరికొన్ని విభాగాలలో ఎంతమంది కార్మికులు కావాలో ఆయా ప్రాంతానికి సంబంధించిన డిఆర్ఎం అధికారి సూచించాలని, ఆ సూచనలు రైల్వే జనరల్ మేనేజర్ నుండి అనుమతి పొందాలని ఆదేశాలను రైల్వే హెడ్ ఆఫీస్ సర్క్యులర్ రూపొందించి క్రింది స్థాయి అధికారులకు పంపిందని, ఈ సర్క్యులర్ ప్రకారం విజయవాడ రైల్వే స్టేషన్ క్లీనింగ్ విభాగంలో పని అవసరం రీత్యా పాత పద్ధతిలో 210 మంది కార్మికులు అవసరం ఉందని తెలిపారు. వినతిపత్రం అందుకున్న ఎంపి కచ్చితంగా న్యాయం చేస్తానని, అవసరమైతే రైల్వే జనరల్ మేనేజర్ స్థాయి నుండి ఆపైన రైల్వే బోర్డు చైర్మన్ వరకు ఈ సమస్యను తీసుకెళ్లి కార్మికులకు ఉపాధిని కల్పించేందుకు పట్టుదలగా కృషి చేస్తానని సిఐటియు నాయకులకు హామీ ఇచ్చారు.

పర్యటిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి, కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ

39వ డివిజన్లో వెలంపల్లి పర్యటన

ప్రజాశక్తి - భవానీపురం : స్థానిక 39వ డివిజన్‌లో గల పలు ప్రజా సమస్యలు పరిష్కారానికి సోమవారం పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు స్థానిక కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవతో కలిసి విస్తతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ఈ రోజు 39వ డివిజన్ పలు ప్రాంతాల్లో అన్ని విభాగాల అధికారులతో కలిసి విస్తతంగా పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకుంటున్నట్లు తెలిపారు.. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యల పురోగతిని పర్యవేక్షించడానికి డివిజన్ పర్యటించడం జరిగిందన్నారు. జగనన్న వచ్చాక ఈ డివిజన్‌ను అభివద్ధి పరచినట్లు తెలిపారు. డివిజన్‌లో అన్ని రోడ్లు కూడా సిమెంట్ రోడ్లు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ, వైసీపీ నాయకులు, నగరపాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొండపల్లిలో 'పోషణ మా కార్యక్రమం'

ఇబ్రహీంపట్నం : ఎన్టీఆర్ జిల్లా మైలవరం సిపిడిఒ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం సూపర్వైజర్ జి.రమాదేవి పోషణ మా కార్యక్రమం కొండపల్లి ఎస్టీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులకు పోషకాహారం గురించి వివరించారు. పోషకాహారం లోపిస్తే తక్కువ బరువుతో పిల్లలు పుట్టే అవకాశం ఉందని గర్భవతులు సూచించారు. పిల్లలకు ప్రతినెలా అంగన్వాడీ కేంద్రంలో బరువు ఎత్తు చూపించాలని తెలియపరిచారు. పోషకాహారం ద్వారా పిల్లల్ని ఆరోగ్యవంతులుగా చేయగలమని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జి రమాదేవి అంగన్వాడి వర్కర్ సిహెచ్ సత్యవేత్తం ఆశా వర్కర్ బి.లలిత, తల్లులు పాల్గొన్నారు. **(ప్ర.వి)**

దద్దరిల్లిన తహశీల్దారు కార్యాలయాలు

జిల్లావ్యాప్తంగా సిపిఎం సమరభేరికి తరలివచ్చిన జనం

చంద్రర్లపాడులో అధికారికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ఇబ్రహీంపట్నంలో ధర్నా చేస్తున్న దృశ్యం

జగ్గయ్యపేటలో...

కంచికచర్లలో...

ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం తహశీల్దార్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఇబ్రహీంపట్నం తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సిపిఎం రాష్ట్ర నాయకులు అజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలను పీడిస్తున్న అధిక ధరలను కరెంటు చార్జీలు గ్యాస్ ధరలు నిత్యవసర వస్తువుల ధరలు తక్షణమే తగ్గించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అంబానీ ఆదానీలకు ప్రజా సొమ్ము ధారా దత్తం చేస్తుందని వారికి ఇచ్చిన సబ్సిడీని ప్రజలపై పన్నుల రూపంలో వసూలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలపై పన్నుల భారాలు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి మహేష్, సిపిఎం టౌన్ కమిటీ నాయకులు ఎ.విఠల్ రావు, సిహెచ్.శివ సుందరరావు, బి వెంకటేశ్వరరావు, షేక్ బాషా, కె.నారాయణ పాల్గొన్నారు.

వీరులపాడు : వీరులపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వీరులపాడు మండల కార్యదర్శి చాట్ల.రవి సిపిఎం మండల కమిటీ సభ్యులు కోడూరు పిచ్చేశ్వరావు, గడ్డం ప్రభాకర్, వట్టి కొండ రమేష్, చావ ప్రసాదు, సుధాకర్, వెంకటేశ్వర్లు బాణావత్. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు : స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ కార్యదర్శి గురవయ్య మాట్లాడారు. అనంతరం తహశీల్దార్ లక్ష్మి కళ్యాణి కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సీఐటీయూ కార్యదర్శి దారా నాగేశ్వరరావు, కొండలు దనమ్మ పాల్గొన్నారు.

కంచికచర్ల : కంచికచర్ల మండల తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బెజ్జం భూషణం, షేక్ జాహిదా, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భూక్యా గోపి నాయక్, మహేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తిరువూరు : సిపిఎం తిరువూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలోస్థానిక బోసుబొమ్మ సెంటర్‌లో సోమవారం మహిళలు, విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం.నాగేంద్ర ప్రసాద్, సిఐటియు జిల్లా ఉపా ధ్యక్షురాలు ఎన్.హెచ్.సుప్రజ, సిపిఎం నాయకులు గుళ్ల పల్లి వెంకటరత్నం, ఎస్వీ భద్రం, బి.వెంకటేశ్వరరావు, ఏ రవి, కె.వెంకటరత్నం, డివైఎఫ్ఐ నాయకలు చెరుకు సత్యనారాయణ, చెరుకు మోహన్ కృష్ణ పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గల సచివాలయం, మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పెరిగిన విద్యుత్ తగ్గించాలని నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని నిరుద్యోగ సంస్థ పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్ ఎం.సూర్యారావుకు సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండలం పట్టణ కార్యదర్శి సొమోజు నాగమణి పాల్గొన్నారు.

మైలవరం : మైలవరంలో ర్యాలీ నిర్వహించి స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి.ఆంజనేయులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రావూరిరమేష్ బాబు, మండల నాయకులు సిహెచ్ సుధాకర్, వజ్రాల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నందిగామ : నందిగామ గాంధీ సెంటర్లో సమరభేరి నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నందిగామ పట్టణ కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నందిగామ పట్టణ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం, సిపిఎం నాయకులు కర్రీ వెంకటేశ్వరరావు, బచ్చలకూర లాజరు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని రంగాపురం గ్రామపంచాయతీ శివారు తాడిగూడెం, వెలగల గూడెంలో సిపిఎం ప్రజా సమస్యల సమరభేరిలో భాగంగా అధిక ధరలు, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న వివిధ కార్యక్రమాల్లో భాగంగా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తుమ్మల వీరాస్వామి, చంద్రరావు, జమలయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

జి.కొండూరు : ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం జి.కొండూరులో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జి.కొండూరు ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు ఐ శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జి.కొండూరు మండల కార్యదర్శి బాలకష్ణ, పెనుగొండ కోటేశ్వరరావు, ఈ శివ, ఈ సాంబయ్య, ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా పంచాయతీ కార్మికుల సంఘ కార్యదర్శి సుబ్బారావు, వివిధ గ్రామాల నుండి విచ్చేసిన మహిళలు పేద రైతులు పాల్గొని జి.కొండూరు తహశీల్దార్‌కు వినతపత్రం అందజేశారు.

రెడ్డిగూడెంలో కరపత్రాలు పంపిణీ...

తిరువూరులో...

వత్సవాయిలో...

వీరులపాడులో...

జి.కొండూరులో వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

చందర్లపాడు : మండల కేంద్రమైన చందర్లపాడులో సోమవారం సిపిఎం చందర్లపాడుశాఖ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో షేక్ హస్సాన్, సందిపోగు లింగయ్య, షేక్ ఉద్దండు పాల్గొన్నారు.

వత్సవాయి : విద్యుత్తు బోర్డు ప్రైవేటీకరణను ఆపాలని సిపిఎం సీనియర్ నాయకులు చిరుమామిళ్ళ హనుమంతరావు, సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని రాంబాబు, బి రాము, గంగుల వెంకయ్య, సోమరవి, ఏసు పోగు వెంకటరత్నం, జానకోటి, కోటేశ్వరావు రాయల వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

మైలవరంలో...

నందిగామలో...

పెనుగంచిప్రోలులో...

బందరులో...

గుడివాడలో...

కంకిపాడులో...

నిరసన గళం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై ఆగ్రహం

తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు

ముగిసిన సిపిఎం 'సమరభేరి'

తాడిగడపలో జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.రఘు

ప్రజాశక్తి-గన్నవరం: పెరిగిన ధరలను తగ్గించాలని, నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ గత నెల 30 నుంచి ఈ నెల 4వ తేదీ వరకు సిపిఎం చేపట్టిన సమరభేరి ముగింపు సందర్భంగా సోమవారం కృష్ణాజిల్లాల్లోని తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తమ నిరసన గళం వినిపించారు. గన్నవరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట జరిగిన ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పెంచిందన్నారు. ఎన్నికలకు ముందు గ్యాస్ ధరలు తగ్గించి ప్రజలను మోసగిస్తుందన్నారు. బిజెపి ఓడిపోతేనే దేశానికి మనుగడ ఉంటుందన్నారు. వైసిపి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచి సామాన్యులపై మోయలేని భారం మోపిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.వెంకటేశ్వరరావు, మల్లంపల్లి ఆంజనేయులు, జయమ్మ, కళ్లం రాంబాబు, కైలే ఏసుదాసు, బుద్ధవరం సర్పంచ్ బడుగు బాలమ్మ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్:** మచిలీపట్నం మండల తాహసిల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ బిజెపి తొమ్మిదేళ్ల పాలనలో పేదలపై భారాలు మోపి కార్పొరేట్లకు వేలాది కోట్ల రూపాయలు రాయితీలు ఇచ్చిందన్నారు. బిజెపి మతోన్మాద విధానాలను ప్రజలందరూ సమైక్యంగా తిప్పికొట్టాలన్నారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, సిహెచ్.రాజేష్, సిహెచ్ జయరావు, ఎండి యునస్, కెవిపిఎస్ పట్టణ అధ్యక్షులు ఎంఎ బెనర్జీ, ఎంఎస్ నారాయణ, సిహెచ్ విజయలక్ష్మి, బూర భవాని పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు:** తహశీల్దార్ కార్యాలయం వద్ద ధరా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టివి లక్ష్మి స్వామి, అజ్మీర వెంకటేశ్వరరావు, కె.రామరాజు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు:** ఉయ్యూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు వి.స్వరూపరాణి మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కె.మస్తాన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కె.శివనాగేంద్రం, బి.రాజేష్, ఎ.తిరుపతయ్య, అన్నే సుబ్బారావు, నిమ్మాది నాగమణి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు:** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం పోలినాయుడు, నాయకులు బి.వి.శ్రీనివాసరావు కుమార్, దళిత సంఘం నాయకులు డి.నిరంజన్‌రావు, మద్దిల రమణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ:** గుడివాడ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్ సిపి రెడ్డి, తమ్మిశెట్టి లక్ష్మణరావు, పి రజిని, సమీర్, యెషయ్య, జీవన్‌ఎస్ కుమారి, పి ప్రభుదాస్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి:** స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి విద్యుత్ బిల్లులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో యద్దనపూడి మధు, మహమ్మద్ కరీముల్లా, వెనిగళ్ల వసంతరావు, బొందలపాటి వెంకటేశ్వరరావు, రావుల దావీదు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మొవ్వ:** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహశీల్దారు సిహెచ్.ఆంజనేయప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శీలం నారాయణరావు, బి.సుబ్రహ్మణ్యం, మద్దుల బసవయ్య, బత్తిన రామచంద్ర పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెడన:** పెడన తహశీల్దార్ మధుసూదన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో పట్టణ కార్యదర్శి గోరు రాజు, పంచల రామనరసింహారావు, వాసా గంగాధరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ:** అవనిగడ్డ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ ఎల్‌విఎస్ రామకృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చౌటపల్లి రవి, బండి ఆదిశేషు, జి శ్రీనివాసరావు, డి.అనసూయమ్మ, రవీంద్రబాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి:** బంటుమిల్లిలో ధర్నా అనంతరం సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ బత్తుల శివశంకరికి వినతపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరుచూరి ధనశ్రీ, మాజేటి శివ శ్రీనివాసరావు, గౌరిశెట్టి నాగేశ్వరరావు, పొదిలి వెంకన్న, బొడ్డు నాగరాజు, లంకదాసు, అజయ్ గోష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు:** తోట్లవల్లూరులో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తాసిల్దారు కుసుమకుమారికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సేలం ప్రకాశరావు, జుజ్జువరపు యోసేపు, అంబటి శ్రీను, వండు నాగేశ్వరరావు, కొండలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి:** తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం తాసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చౌటపల్లి రవి, మోపిదేవి మండల కార్యదర్శి బండి ఆదిశేషు, నాగేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు, సహదేవుడు, రాజశేఖర్ ఇతరులు పాల్గొన్నారు. **పామర్రు:** పామర్రులో డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పామర్రు మండల కన్వీనర్ ఓ గంగాధర్ ప్రసాద్, మాదల వెంకటేశ్వరావు, ముళ్లపూడి విల్సన్, కొడమంచిలి వెంకటేశ్వరరావు , లక్షణం, ఆదిశేషు పాల్గొన్నారు. **పెనమలూరు:** తాడిగడప మున్సిపాలిటీ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు మాట్లాడుతూ చదువుకున్న యువతకు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యుత్ భారాలు ప్రజలపై మోపుతున్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందునే గ్యాస్ సిలిండర్ ధర తగ్గించారని విమర్శించారు. అనంతరం తాడిగడప మున్సిపాలిటీ అసిస్టెంట్ కమిషనర్ అభినేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పాడ త్రిమూర్తులు, ఖాశీం, పుసులూరు లక్ష్మీనారాయణ, అన్నవరపు శ్రీనివాసరావు, జువన్నపూడి వెంకటేశ్వరావు, మరీదు భాస్కరరావు, విసం సోమశేఖర్, అమరయ్యశాస్త్రి, బాబు, పాల శీను, రాంబాబు. సింహాచలం, సత్యనారాయణ పాల్గొన్నారు. **కంకిపాడు :** నిత్యావసర వస్తువులు, డీజిల్, పెట్రోల్, గ్యాస్, వంట నూనెలు ధరలు తగ్గించాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని కోరుతూ కంకిపాడు తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పంచకర్ల రంగారావు, మండల కార్యదర్శి టి నరేష్, పి దుర్గాప్రసాదు, వి మరియదాసు, వై జోజి, వేమూరి నాగేశ్వరావు, ఈడా కోటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల:** తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి తహసీల్దార్ బి.రామానాయక్‌కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకా రామచంద్రరావు, గూడపాటి బాబురావు, కొండపల్లి శ్రీకాంత్, కటికల ప్రసాద్, మూల్పురి వెంకయ్య చౌదరి, వెనిగళ్ల నాగమణి పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో...

ఘంటసాలలో...


గుడ్లవల్లేరులో...

పామర్రులో...


ఉయ్యూరులో...


మొవ్వలో...


అవనిగడ్డలో...


బంటుమిల్లిలో...

చల్లపల్లిలో...


మోపిదేవిలో...

పెడనలో...

స్పందనలో 103 అర్జీల నమోదు

ప్రజాశక్తి - విజయవాడ : స్పందన అర్జీల పరిష్కారంలో అధికారులు ఆలసత్వం చూపక నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేధిక స్పందన కార్యక్రమంలో భాగంగా సోమవారం నగరంలోని కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్, డిఆర్‌వో కె. మోహన్‌కుమార్‌లు అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పీడి కె.శ్రీనివాస్, ఐసిడిఎస్ పీడి జి. ఉమాదేవి, జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ యం విజయభారతి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి యం. రుక్మాంగదయ్య, హౌసింగ్ పిడి రజినీ కుమారి, పశుసంర్థక శాఖ జెడి కె. విద్యాసాగర్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బాలాజీ కుమార్, ఆర్అండ్‌బి ఎస్ఇ వి.కె. విజయశ్రీ, ఇరిగేషన్ ఎస్ఇ విష్ణుమోహన్‌రావు, ఎల్‌డియం కె. ప్రియాంక, డ్వామా పిడి జె. సునీత, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పారిశుధ్య సిబ్బందికి రెయిన్ కోట్లు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ : విఎంసి కార్యాలయం వద్ద మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆధ్వర్యంలో సోమవారం పారిశుధ్య కార్మికులకు 300 రైన్ కోట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీ శైలజా రెడ్డి, ఫ్లోర్‌లీడర్ వెంకట సత్యనారాయణ, 43వ డివిజన్ కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. పి.రత్నావళి పాల్గొన్నారు.

అధిక ధరలు, భారాలపై నిరసన గళం

(మొదటి పేజీ తరువాయి)

మధ్యతరగతి ప్రజలు ఏవిధంగా నలిగిపోతున్నారో తెలిపేవిధంగా కళ్లకు కట్టినట్లుగా చూపారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఇవ్వాలని, రూ.400లకే గ్యాస్ ఇవ్వాలని, నిత్యావసర ధరలు తగ్గించాలని, గిరిజన యువతకు ప్రత్యేక డిఎస్‌సి ప్రకటించాలని, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని ఆయా వస్తువుల నమూనాలను ప్రదర్శించారు. అలాగే నిరుద్యోగులు ఖాళీప్లేట్లను ప్రదర్శిస్తూ బిచ్చమెత్తుకుంటున్నట్లు ప్రదర్శించారు. నిరుద్యోగ భూతాన్నీ ప్రదర్శించారు. ఏ విధంగా విద్యుల్ బిల్లుల భారంగా ఉన్నాయో విధంగా ఒక యువకుడి తలచుట్టూ చిన్నచిన్న బల్బులతో కూడిన వైర్ చుట్టి దానికి విద్యుత్ బిల్లులు చూపిస్తూ చేసిన ప్రదర్శన ఆలోచింప చేసింది. అలాగే విద్యుత్ ప్రైవేటీకరణ, 2014లో రూ.409 ఉన్న గ్యాస్ ధర, నేడు రూ.1155కు పెరిగిన వైనాన్ని తెలిపే విధంగా చేసిన ప్రదర్శన విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వాలు మోపుతున్న భారాలను తెలిపే విధంగా చేపట్టన ఈ వినూత్న ప్రదర్శనలను ప్రజలను ఆలోచింప చేశాయి. అనంతరం గాంధీనగర్ తహశీల్దార్ కార్యాలయం (సెంట్రల్ మండలం) డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసమూర్తికి నేతలు వినతిపత్రం అందజేశారు. ఆ వినతిపత్రాన్ని కలెక్టర్‌కు పంపుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్‌తోపాటు నాయకులు కె.శ్రీదేవి, బి.రమణరావు, బోయి సత్యబాబు, కె దుర్గారావు, పి కృష్ణ, ఎ. వెంకటేశ్వరరావు, టి ప్రవీణ్, ఎం సీతారాములు, వై సుబ్బారావు, చింతల శ్రీను, ఝాన్సీ, ఇవి నారాయణ, బి. చిన్నారావు, కె సరోజ తదితరులు పాల్గొన్నారు.

అలాగే కృష్ణాజిల్లా గన్నవరంలో జరిగిన ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, జిల్లా కేంద్రమైన మచిలీపట్నం, పెనమలూరు మండలం తాడిగడపలో జరిగిన కార్యక్రమాల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైన కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. ధరలు పెంపు, జిఎస్‌టి తదితర వివిధ రకాలుగా లక్షల కోట్ల మేర ప్రజలపై మోడీ ప్రభుత్వం భారాలు మోపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు అదాని, అంబానీ లాంటి కార్పొరేట్ దిగ్గజాలకు రాయితీలు, లాభాల రూపంలో దేశ సంపదను కట్టబెట్టడమే పనిగా పెట్టుకుందని విమర్శించారు. దళారుల లాగా కార్పొరేట్లకు కేంద్రం ఊడిగం చేస్తుందన్నారు. ప్రజావ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకు రక్షా బంధన్, చంద్రయాన్-3, జి-20 ఇలా రకరకాలుగా ప్రధాని మోడీ ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. మోడీ అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచిందన్నారు. స్మార్ట్ మీటర్లు, చెత్తపన్ను, నీటి పన్ను, డ్రైనేజీ పన్ను, ఆస్తి పన్ను ఇలా అనేక రూపాల్లో పన్నులను విధించారని ఆందోళన వ్యక్తం చేశారు.

స్పందనలో 24 అర్జీలు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు సంతప్తికర పరిష్కారాలు అందించాలని, సమస్యలు పునరావతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో వారు పాల్గొని వివిధ సమస్యలపై వచ్చిన 24 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిని సంబంధిత విభాగం అధికారులకు తెలియజేసి సూచించిన గడువులోపు నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. పట్టణ ప్రణాళిక విభాగం-12, ఇంజినీరింగ్ విభాగం-4, రెవెన్యూ-2, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు.సి.డి)-5, పబ్లిక్ హెల్త్ విభాగం నుండి -1 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి.సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. పి.రత్నావళి, డిప్యూటీ కమిషనర్ (రెవిన్యూ) డి.వెంకటలక్ష్మి, జాయింట్ డైరెక్టర్ (అమత్) డా.కె.బి.ఎన్.ఎస్ లతా, ఎస్టేట్ ఆఫీసర్ ఓ.శ్రీనివాస్, (డిప్యూటీ సిటి ప్లానర్ ప్లానింగ్) జుబిన్ శిరన్ రాయ్, మేనేజర్ బి.శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

నోటీసు

టు
షేక్ మస్తాన్, తండ్రి : మీరాసాహెబ్,
ఆటోనగర్, మసీదు ప్రక్కన, ప్లాట్ నెం. 62,
బ్లాక్ నెం. 18ఇ, 4వ రోడ్డు, 3వ క్రాస్‌రోడ్డు,
విజయవాడ.

నా క్లయింటు మరియు కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, యాకమూరు గ్రామకాపురస్తులు కొసనం (లేటు) నారాయణరావు గారి కుమారుడు కొసనం శ్రీనివాసరావు గారు నాకు ఇచ్చిన సమాచారం మేరకు జారీ చేయుచున్న నోటీసు.

నా క్లయింటు తాలూకు తోట్లవల్లూరు మండలం, యాకమూరు గ్రామ రీ.సర్వే నెం. 95/7 లో య.0-40 ట్లు భూమిని రూ.29,50,000/- (అక్షరాల ఇరువది తొమ్మిది లక్షల యాబది వేల రూపాయలు)కు క్రయం పొందుటకు ఖరారు పడి ది. 24-8-2016న విక్రయ బయానా అగ్రిమెంటు వ్రాయించుకొని రూ. 3,00,100/-లు (అక్షరాల మూడు లక్షల ఒక వంద రూపాయలు) బయానా ఇచ్చియున్నారు. మిగిలిన సొమ్ము నాలుగు నెలలలోగా నా క్లయింటుకు చెల్లించి మీ పేరున గాని మీరు కోరిన వారి పేరున గాని విక్రయ దస్తావేజు వ్రాయించుకొని రిజిష్టరు పొందుటకు అంగీకరించి యున్నారు.

కానీ తదుపరి నా క్లయింటు ఎన్నిసార్లు మిమ్ములను మిగిలిన క్రయధనం చెల్లించి, స్థిరాస్థిని రిజిష్టరు చేయించుకొన వలసినదిగా కోరినప్పటికి మీరు సరైన సమాధానం చెప్పక కాలయాపన చేస్తున్నారు. కావున ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ తేదీ నుండి 7 రోజులలోగా మీరు నా క్లయింటుకు చెల్లించ వలసిన మిగిలిన క్రయధనం వడ్డీతో సహా పూర్తిగా చెల్లించి స్థిరాస్తిని రిజిష్టరు చేయించుకొనవలసినదిగా తెలియజేయడమైనది. అట్లు వారం రోజులలోగా మీరు మిగిలిన క్రయ ధనమును చెల్లించి రిజిష్టరు చేయించుకొనని యెడల ది.24-8-2016న వ్రాసుకున్న విక్రయ బయానా అగ్రిమెంటు రద్దు అగునని మరియు మీరు లోగడ చెల్లించిన బయానా సొమ్ము తిరిగి చెల్లించబడదని తెలియచేయడమైనది.

ఉయ్యూరు
ది.4-9-2023

ఇట్లు
కాగిత గోపీచంద్
అడ్వకేట్, ఉయ్యూరు.
సెల్ : 98492 86239

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE COURT, GUDIVADA
E.P.No. 20/2023 in O.S. No. 101/2012

Between:
Katta Nageswara Rao, S/o. Jaganmohan Rao, Hindu, aged about 64 years, Propeties, Devapudi, Devapudi Village, Mandavali Mandal, Krishna Dist...D.H.R.
AND
Kandula Ramulu, (Died) and 3 others ...... J.D.Rs.

పై నెంబరు ఇ.పి.లో 2వ జెడిఆర్ అనగా కందుల మాధవి, భర్త లేట్ వెంకటేశ్వరరావు, హిందు, వయస్సు 53 సం॥లు, డోర్ నెం. 19/11, చెంచుపేట, బేతవోలు, గుడివాడ, కృష్ణాజిల్లా, వారికి శ్రీ కోర్టువారి ద్వారా పంపిన నోటీసులు సెర్వ్ కానందున నోటీసులు సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా అమలు చేయుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పై నెంబరు ఇ.పి.లోని 2వ జెడిఆర్ ది.14-9-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు కోర్టువారి యెదుట ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ, హాజరై ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల పై నెంబరు దావా పరోక్షంగా తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 14-9-2023

ఇట్లు
శ్రీ జి.యల్.యన్.వి.అప్పాజి,
బి.కాం.,బి.యల్.,
డిహెచ్‌ఆర్ తరపు న్యాయవాది, గుడివాడ.

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE COURT, GUDIVADA
E.A. No. 106/2023 in E.P.No. 20/2023 in O.S. No. 101/2012

Between:
Katta Nageswara Rao, S/o. Jaganmohan Rao, Hindu, aged about 64 years, Propeties, Devapudi, Devapudi Village, Mandavali Mandal, Krishna Dist...D.H.R.
AND
Kandula Ramulu, (Died) and 3 others ...... J.D.Rs.

పై నెంబరు పిటీషన్‌లో 2వ జెడిఆర్ అనగా కందుల మాధవి, భర్త లేట్ వెంకటేశ్వరరావు, హిందు, వయస్సు 53 సం॥లు, డోర్ నెం. 19/11, చెంచుపేట, బేతవోలు, గుడివాడ, కృష్ణాజిల్లా, వారికి శ్రీ కోర్టువారి ద్వారా పంపిన నోటీసులు సెర్వ్ కానందున నోటీసులు సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా అమలు చేయుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పై నెంబరు ఇ.పి.లోని 2వ జెడిఆర్ ది.14-9-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు కోర్టువారి యెదుట ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ, హాజరై ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల పై నెంబరు దావా పరోక్షంగా తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 14-9-2023

ఇట్లు
శ్రీ జి.యల్.యన్.వి.అప్పాజి,
బి.కాం.,బి.యల్.,
డిహెచ్‌ఆర్ తరపు న్యాయవాది, గుడివాడ.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
విజయవాడ బ్రాంచి ఆఫీసులు -
-బోడెమ్మ హోటల్ ప్రక్కన, బి ఆర్ పి రోడ్, 1 టౌన్.
-శ్రీ కృష్ణ నిలయం, బ్యాంక్‌ఆఫ్ బరోడా పైన, ఏలూరు రోడ్డు, గవర్నర్‌పేట.
- జమ్మిచెట్టు సెంటర్, మోడరన్ అకాడమీ కాలేజ్ ప్రక్కన, మొఘల్‌రాజపురం.
- # 43-144-5, ఫస్ట్‌ఫ్లోర్, పైపులరోడ్డు, రామాలయం గుడి ఎదురు, అజిత్‌సింగ్‌నగర్. ఫోన్ : 9121591614

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-09-2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 550.21 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
VIJAYAWADA AREA CELL NO- 9492934845

మహారాజశ్రీ రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి :: విజయవాడ
ఐ.పి.నెం.92/2021

బిట్వీన్:
అడ్డాల వెంకటరావు ... పిటీషనర్
మరియు
ఎస్. శివపార్వతి మరియు 27 ఇతరులు ... రెస్పాండెంట్స్
పై నెంబరు ఐ.పిలో రెస్పాండెంట్స్ అయిన
5వ రెస్పాండెంట్: తొత్తు సంజీవయ్య, డోర్ నెం. 19-13-34/1, పాతరాజరాజేశ్వరిపేట, విజయవాడ-1.
7వ రెస్పాండెంట్: అప్పికొండ పైడిరాజు, డోర్ నెం. 19-14/1-71, పాతరాజరాజేశ్వరిపేట, విజయవాడ-1.
9వ రెస్పాండెంట్: షేక్ నాగూర్, డోర్ నెం.19-14/1-34, పాతరాజరాజేశ్వరిపేట, విజయవాడ-1.
10వ రెస్పాండెంట్: ఎండి. జానీ, కేరాఫ్ యం.జె. ఎంటర్ ప్రైజెస్, సాయి హోటల్ రోడ్డు, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-10.
11వ రెస్పాండెంట్: డి. జయచందర్, డోర్ నెం. 19-17-214, పాత రాజరాజేశ్వరిపేట, విజయవాడ-1.
17వ రెస్పాండెంట్: ఎండి. రఫీ, డోర్ నెం.19-17-214, పాత రాజరాజేశ్వరిపేట, విజయవాడ-1.
19వ రెస్పాండెంట్: ఎన్. రాజబాబు, డోర్ నెం.19-13/6-14, పాతరాజరాజేశ్వరిపేట, విజయవాడ-1.
20వ రెస్పాండెంట్: సయ్యద్ రిజ్వాన్, డోర్ నెం.19-13-14, పాత రాజరాజేశ్వరిపేట, విజయవాడ-1.
24వ రెస్పాండెంట్: జి. నాగబాబు, డోర్ నెం.19-14-3, పాత రాజరాజేశ్వరిపేట, విజయవాడ-1.
27వ రెస్పాండెంట్: షేక్ ఫాతిమా, డోర్ నెం.19-13-14, పాత రాజరాజేశ్వరిపేట, విజయవాడ-1.

మీ హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు ది.14-9-2023వ తేదీన వాయిదా వేసినారు. కావున మీరు కానీ, మీ తరపున అడ్వకేటు గానీ ది.14-9-2023 ఉదయం గం.10.30 ని.లకు హాజరు అయ్యి సమాధానం చెప్పవల్సి ఉంది లేని పక్షంలో సదరు ఐ.పి.ని మీ పరోక్షమున కోర్టు వారు తీర్మానించెదరు.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
సరెళ్ళ రవికుమార్, సిహెచ్. శివకృష్ణ, న్యాయవాదులు
డోర్ నెం.42-7-18, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ

Court Notice

IN THE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE, VIJAYAWADA
I.A.No. 422 of 2021.
In A.S.139 of 2018.

Between :-
Durbha Viswanath Kumar. ...APPELLANT.
and
Pattan Jani Khan. (D.Hr -1)
And others ....RESPONDENTS
To,
9).Sikander, father's name not known,Muslim, aged 58 years, resident of D.No.6-9-8, Poorna Electricals, Tailorpet, Vijayawada.
10). Kowsar Bhanu, daughter of Sikander, Muslim, aged 36 years, R /o D.No.6-9-8, Poorna Electricals, Tailorpet, Vijayawada.
11). Karimullah, son of Sikander, Muslim, aged 34 years, R/o D.No. 6-9-8, Poorna Electricals, Tailorpet, Vijayawada.
12). Patan Dilshad, daughter of Sikander, Muslim, aged 28 years, R/o D.No.6-9-8, Poorna Electricals, Tailorpet, Vijayawada.
13). Sh. Mahabi, wife of Azad, Muslim, aged 50 years, R/o D.No.6-9-8, Poorna Electricals, Tailorpet, Vijayawada.
You are hereby informed that in the above petition, you have to appear before the above Honourable Court, on 08-09-2023, at 10.30 a.m. either in person or through your advocate. Incase of your non appearance before the above Honourable Court, the matter will be adjudicated in your absence.
"By Order Of the court "
Hearing Date : 08-09-2023
U.R.P Srinivas, Advocate,
F-1, Ankur complex,Governorpet,
Vijayawada-2.Ph:9948084906

Court Notice

IN THE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE, VIJAYAWADA
I.A.No. 421 of 2021.
In A.S.139 of 2018.

Between :-
Durbha Viswanath Kumar. ...APPELLANT.
and
Pattan Jani Khan. (D.Hr -1)
And others ....RESPONDENTS
To,
9).Sikander, father's name not known,Muslim, aged 58 years, resident of D.No.6-9-8, Poorna Electricals, Tailorpet, Vijayawada.
10). Kowsar Bhanu, daughter of Sikander, Muslim, aged 36 years, R /o D.No.6-9-8, Poorna Electricals, Tailorpet, Vijayawada.
11). Karimullah, son of Sikander, Muslim, aged 34 years, R/o D.No. 6-9-8, Poorna Electricals, Tailorpet, Vijayawada.
12). Patan Dilshad, daughter of Sikander, Muslim, aged 28 years, R/o D.No.6-9-8, Poorna Electricals, Tailorpet, Vijayawada.
13). Sh. Mahabi, wife of Azad, Muslim, aged 50 years, R/o D.No.6-9-8, Poorna Electricals, Tailorpet, Vijayawada.
You are hereby informed that in the above petition, you have to appear before the above Honourable Court, on 08-09-2023, at 10.30 a.m. either in person or through your advocate. Incase of your non appearance before the above Honourable Court, the matter will be adjudicated in your absence.
"By Order Of the court "
Hearing Date : 08-09-2023
U.R.P Srinivas, Advocate,
F-1, Ankur complex,Governorpet,
Vijayawada-2.Ph:9948084906

Court Notice

IN THE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE, VIJAYAWADA
I.A.No. 420 of 2021.
In A.S.139 of 2018.

Between :-
Durbha Viswanath Kumar. ...APPELLANT.
and
Pattan Jani Khan. (D.Hr -1)
And others ....RESPONDENTS
To,
9).Sikander, father's name not known,Muslim, aged 58 years, resident of D.No.6-9-8, Poorna Electricals, Tailorpet, Vijayawada.
10). Kowsar Bhanu, daughter of Sikander, Muslim, aged 36 years, R /o D.No.6-9-8, Poorna Electricals, Tailorpet, Vijayawada.
11). Karimullah, son of Sikander, Muslim, aged 34 years, R/o D.No. 6-9-8, Poorna Electricals, Tailorpet, Vijayawada.
12). Patan Dilshad, daughter of Sikander, Muslim, aged 28 years, R/o D.No.6-9-8, Poorna Electricals, Tailorpet, Vijayawada.
13). Sh. Mahabi, wife of Azad, Muslim, aged 50 years, R/o D.No.6-9-8, Poorna Electricals, Tailorpet, Vijayawada.
You are hereby informed that in the above petition, you have to appear before the above Honourable Court, on 08-09-2023, at 10.30 a.m. either in person or through your advocate. Incase of your non appearance before the above Honourable Court, the matter will be adjudicated in your absence.
"By Order Of the court "
Hearing Date : 08-09-2023
U.R.P Srinivas, Advocate,
F-1, Ankur complex,Governorpet,
Vijayawada-2.Ph:9948084906

Court Notice

IN THE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE, VIJAYAWADA
I.A.No. 419 of 2021.
In A.S.139 of 2018.

Between :-
Durbha Viswanath Kumar. ...APPELLANT.
and
Pattan Jani Khan. (D.Hr -1)
And others ....RESPONDENTS
To,
9).Sikander, father's name not known,Muslim, aged 58 years, resident of D.No.6-9-8, Poorna Electricals, Tailorpet, Vijayawada.
10). Kowsar Bhanu, daughter of Sikander, Muslim, aged 36 years, R /o D.No.6-9-8, Poorna Electricals, Tailorpet, Vijayawada.
11). Karimullah, son of Sikander, Muslim, aged 34 years, R/o D.No. 6-9-8, Poorna Electricals, Tailorpet, Vijayawada.
12). Patan Dilshad, daughter of Sikander, Muslim, aged 28 years, R/o D.No.6-9-8, Poorna Electricals, Tailorpet, Vijayawada.
13). Sh. Mahabi, wife of Azad, Muslim, aged 50 years, R/o D.No.6-9-8, Poorna Electricals, Tailorpet, Vijayawada.
You are hereby informed that in the above petition, you have to appear before the above Honourable Court, on 08-09-2023, at 10.30 a.m. either in person or through your advocate. Incase of your non appearance before the above Honourable Court, the matter will be adjudicated in your absence.
"By Order Of the court "
Hearing Date : 08-09-2023
U.R.P Srinivas, Advocate,
F-1, Ankur complex,Governorpet,
Vijayawada-2.Ph:9948084906

అర్జీలకు సత్వర పరిష్కారం : ఎస్‌పి

సమస్యను వింటున్న ఎస్‌పి జాషువా

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: ప్రజలు ఎదుర్కునే సమస్యల పరిష్కారం కోసం పోలీసులను ఆశ్రయిస్తారని, న్యాయం జరుగుతుందని నమ్మకంతో వచ్చిన వారికి సత్వర పరిష్కారం చూపడం అధికారుల బాధ్యతని జిల్లా ఎస్పీ పి జాషువా తెలిపారు. నమ్మకంతో ఫిర్యాదు చేయడానికి వచ్చే ప్రజలకు చట్టపరంగా న్యాయం అందించడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందన్నారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్పందనకు జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించారు. సమస్యలు చట్ట పరిధిలో నిర్ణీత సమయంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మచిలీపట్నం సుకర్లాబాదకు చెందిన వివాహిత సరితకు 2021 లో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. అయితే మరింత అదనపు కట్నం కోసం అత్తమామలు వేధిస్తున్నారని, అదనపు కట్నం కోసం రెండు నెలల గర్భవతిగా ఉన్న తనను పుట్టింటికి పంపించారని తెలిపింది. ఆడపిల్లకు జన్మనివ్వగా ఆడపిల్ల పుట్టిందనే నెపంతో ఆత్మహత్య చేసుకొని చనిపోమని ప్రేరేపిస్తున్నారని, ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని ఫిర్యాదులో పేర్కొంది. మచిలీపట్నం చెందిన శివ వెంకట్ తనతో పాటు కలిసి చదివిన స్నేహితుడు కాకినాడలో ఉద్యోగం ఉందని నమ్మబలికి ట్రైనింగ్, ఆన్లైన్లో పరీక్ష అంటూ ఎగ్జామ్స్ రాయించాడు. కాగా జాబ్ కోసం రూ లక్ష తీసుకున్నాడని, డబ్బు ఇచ్చేయమని నిలదీస్తే బెదిరిస్తున్నాడని న్యాయం చేయమని ఎస్పీని కోరాడు. తోట్లవల్లూరుకు చెందిన వద్దుడు నాజరుకు ముగ్గురు కుమారులు. వయసు మళ్లీన వద్ద తల్లిదండ్రులను చూడక పోగా నివాసం ఉంటున్న ఇంటిని సైతం అమ్మి వాటాలు తీసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. కనీసం యోగక్షేమాలు చూడక పోగా దూషిస్తున్నారని న్యాయం చేయాలని ఎస్పీని కోరాడు.

టిడిపి కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ

మహాశక్తి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలో నిర్వహించారు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు బండే కనకదుర్గ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి చంద్రబాబు నాయుడు అధికారంలోకొస్తే ప్రవేశపెట్టనున్న మినీ మేనిఫెస్టో వివరాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం బాబు, మాచవరపు ఆదినారాయణ, బచ్చు రఘునాథ్, పైడిపాముల కృష్ణకుమారి, విశ్వనాథపల్లి , యాసం లంకమ్మ, నారాయణమ్మ, గుంటూరు వినయ్, దాసినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు

దాతల సహకారంతో గ్రామాల అభివృద్ధి

ప్రజాశక్తి-పమిడిముక్కల

గ్రామాల అభివృద్ధికి దాతలు సహకరించాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నవరత్నాలు సంక్షేమంతో దూసుకెళ్తుందని తెలిపారు. సోమవారం పమిడిముక్కల మండలంలోని ఐనవూర్లో గడపగడప కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమ్మఒడి, నాడు నేడు, జగనన్న కాలనీలు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా దేవరపల్లి అగ్గి రామయ్య రూ. 1.50 లక్షల విలువైన వంట సామాగ్రిని గ్రామానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు యలమంచిలి గణేష్, గ్రామ సర్పంచ్ కొండా జయలక్ష్మి, దేవరపల్లి అశోక్, దేవరపల్లి దేవ పాలన, దేవరపల్లి రాజారావు, మారపాక మహేశ్వరం ఎంపీటీసీ సభ్యులు ఆదిశేష్ పాల్గొన్నారు.

వేగంగా ఓటర్ల జాబితా సవరణ : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో ఫోటో ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం వేగవంతం చేయాలని, నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు డిఆర్వో కు సూచించారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఎంకె మీనా సోమవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఫోటో ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమ నిర్వహణపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న ఫోటో ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం వేగవంతం గావించాలన్నారు. కొత్త ఓటర్ల నమోదుకు వచ్చిన ఫారం-6 వివరాలు ఫారం-9 లిస్టులో అప్లోడ్ చేయవలసి ఉంటుందన్నారు. ఎక్కడైనా ఏ నియోజకవర్గంలోనైనా ఫారం-6 అధిక సంఖ్యలో వచ్చిన సందర్భాల్లో సమగ్ర పరిశీలన జరపాలన్నారు. ప్రతి 15 రోజులకోసారి ఫోటో ఓటరు గుర్తింపు కార్డులు జనరేట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర ఎన్నికల సంఘం నేరుగా పర్యవేక్షిస్తున్నదన్నారు. ప్రతి సోమవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తారని తెలిపారు. కావున ఫోటో ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం పటిష్టవంతంగా నిర్వహించాలని, నాణ్యమైన ఓటర్ల జాబితాలు తయారు చేయుటకు కషి చేయాలని అన్నారు.

9న జాతీయ లోక్‌అదాలత్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక ఆదేశానుసారం, కష్ణా జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 9 వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కెవి.రామకష్ణయ్య తెలిపారు. సోమవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కష్ణా. ఎన్టీఆర్ జిల్లాలు మరియు ఏలూరు జిల్లాలోని నూజివీడు, కైకలూరు కోర్టుల పరిధిలో ఈ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని కాబట్టి రాజీ పడదగిన కిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటారు వాహన ప్రమాద క్లైములు మరియు అన్నిరకాల సివిల్ కేసులు రాజీ చేసుకొనవచ్చును అని తెలిపారు.గత లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా 40,039 కేసులు పరిష్కారం కాగా ఈ దఫా లోక్ అదాలత్ లో కూడా గతసారి లోక్ అదాలత్ లో పరిష్కరించిన కేసుల సంఖ్య కు తగ్గకుండా కేసులను పరిష్కరించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. మచిలీపట్నం, విజయవాడ, గుడివాడ, నూజివీడు, నందిగామ, అవనిగడ్డ, కైకలూరు, గన్నవరం, తిరువూరు, జగ్గయ్యపేట, బంటుమిల్లి, మైలవరం, ఉయ్యూరు మరియు మొవ్వ కోర్టుల ఆవరణలో దాదాపు గా 40 బెంచ్‌లను ఏర్పాటు చేసి ఈ జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామన్నారు.

ముస్లింల సంక్షేమానికి కృషి : వైసిపి

సంక్షేమ పథకాల కరపత్రాలను పంచుతున్న ముస్లింలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: ముస్లింల సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన రెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం కష్ణాజిల్లా అధ్యక్షుడు అయుబ్ ఖాన్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అంజాద్ భాష, గుడివాడ శాసనసభ్యులు కొడాలి వెంకటేశ్వరరావు (నాని) సూచనలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఖాదర్బాషా ఆదేశాల మేరకు సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం కృష్ణా జిల్లా అధ్యక్షులు అయుబ్ ఖాన్ గుడ్లవల్లేరు మండలంలోని గుడ్లవల్లేరు, వేమవరం, దగ్గుమిల్లి, కట్టవానిచెరువు గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని మసీదులలో " హర్ దిల్ మే వైయస్సార్ హమ్ సబ్ జగన్ కే సాత్" కార్యక్రమంను ఆయన నిర్వహించి ముస్లిం పెద్దలకు కరపత్రాలను పంపిణీ చేశారు. సందర్భంగా అయుబ్ ఖాన్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీ వర్గ ప్రజల సంక్షేమం కోసం విశేష కృషి చేస్తున్నారు పేర్కొన్నారు. మసీదులలోని ఇమామ్లు మౌజలకు ప్రతినెల పదిహేను వేల రూపాయల గౌరవ వేతనాలతో పాటు షాది తోఫా పథకంలో భాగంగా వధూవరులకు లక్ష రూపాయలు ప్రోత్సాహకం అందిస్తున్నారని పేర్కొన్నారు. హజ్ కు వెళ్లిన ముస్లిం యాత్రికులకు ఒక్కొక్కరికి 80 వేల రూపాయలు చొప్పున చేయూత అందించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ముస్లిం సోదరులందరూ సీఎం వైఎస్ జగన్ కు వెన్నుదన్నుగా నిలవాలని కోరారు. కొడాలి నాని ను రాబోయే ఎన్నికల్లో గుడివాడ శాసనసభ్యునిగా భారీ మెజార్టీతో గెలిపించేందుకు ముస్లింలందరూ కషి చేయాలి అన్నారు. వైయస్ జగన్ ను రెండోసారి ముఖ్యమంత్రి చేసేందుకు మైనార్టీలందరూ పాటుపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ మైనార్టీ సెల్ గుడివాడ, పెడన అధ్యక్షులు షేక్ బాజీ, అబ్దుల్ రౌఫా, గుడ్లవల్లేరు పరిషత్ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రహీం, పెడన పట్టణ సచివాలయాల కన్వీనర్ మతిన్ ఖాన్, వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు రియాజుల్ రెహమాన్, షేక్ అలీమ్, షేక్ సుభాని పాల్గొన్నారు.

గాంధీనాగరాజన్‌కు మద్దతు తెలుపుతున్న మహిళలు

మణిపూర్ బాధితులకు న్యాయం చేయాలి

ధర్నాచౌక్‌లో గాంధీ నాగరాజన్ నిరాహార దీక్ష

ప్రజాశక్తి-వన్‌టౌన్: మణిపూర్ ఘటనపై, దేశంలో స్త్రీల పైన జరుగుతున్న అత్యాచారాలపై, మతాల మధ్య చిచ్చులను ఖండిస్తూ ఊర్మిళానగర్‌లోని గాంధీ దేశం సోషల్‌వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు గాంధీ నాగరాజన్ సోమవారం గాంధీనగర్‌లోని ధర్నాచౌక్‌లో రెండు రోజుల రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భగా గాంధీ నాగరాజన్ మాట్లాడుతూ పార్లమెంట్, చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, నాడే మహిళాభివృద్ధి సాధ్యమని అన్నారు. కాగా నాగరాజన్‌ను ఆంధ్రప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లాం తాంతియాకుమారి, కాంగ్రెస్ మైనార్టీసెల్ విజయవాడ ఛైర్మన్ ఖాజా మొహినుద్దీన్, సిటీ ఎస్సీ సెల్ ఛైర్మన్ రాచర్ల సూర్యప్రకాష్, డిఆర్ఆర్, మానిత, వెన్నం మల్లికారెడ్డి, సిహెచ్ హేమలత, న్యాయవాది బోను జయమ్మ, తదితరులు పరామర్శించి ఆయన దీక్షకు తమ సంఘీభావాన్ని తెలియచేశారు.

వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న పాకాలపాటి కిరణ్

నందిగామ వైస్‌చైర్మన్‌గా కిరణ్ ప్రమాణం

ప్రజాశక్తి - నందిగామ : వైస్ చైర్మన్ మాడుగుల నాగరత్నమ్మ మతి చెందటంతో ఖాళీగా ఉన్న వైస్‌చైర్మన్ స్థానానికి సోమవారం ఎన్నిక నిర్వహించారు. ప్రత్యేక అధికారి తిరువూరు రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ ప్రసన్న లక్ష్మి ఆధ్వర్యంలో కిరణ్ ప్రమాణ స్వీకారం చేశారు. వైస్‌చైర్మన్‌గా అవకాశం కల్పించిన నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్‌మోహన్‌రావు, ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్‌లకు పాకాలపాటి కష్ణ (కిరణ్) కతజ్ఞతలు తెలిపారు. పాకాలపాటి కిరణ్‌ను కౌన్సిల్ సభ్యులతో కలిసి సత్కరించి, ఎంఎల్ఎ మొండితోక జగన్‌మోహన్‌రావు అభినందించారు. అనంతరం వైస్ చైర్మన్‌గా ఎంపికైనట్లు ధ్రువీకరణ పత్రం ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు, ప్రత్యేక అధికారి ప్రసన్న లక్ష్మి అందజేశారు. నందిగామ పట్టణ అభివద్ధికి కలిసికట్టుగా పనిచేయాలని.. మున్సిపాలిటీ మరింత అభివద్ధి చెందేలా కషి చేయాలని ఎంఎల్ఎ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మండవ వరలక్ష్మి, కమిషనర్ డాక్టర్ జయరాం, ఎఇ ఫణి శ్రీనివాస్, వైస్ చైర్మన్ ఓర్సు లక్ష్మి పాల్గొన్నారు.

బిఒబి ఆర్థిక సహకారం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: బ్యాంక్ ఆఫ్ బరోడా మచిలీపట్నం శాఖ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ స్కీంలో (సిఎస్ఆర్) భాగంగా సోమవారం డాక్టర్ పట్టాభి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకుకు అత్యవసరమైన ఎయిర్ కండిషనర్ పరికరం కొనుగోలు నిమిత్తం ఆర్థిక సహకారం అందించింది. రూ.42 వేలు చెక్ బ్రాంచ్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజరులు కట్టా కళ్యాణి, కర్రి శిరీష, రెడ్‌క్రాస్ సెక్రెటరీ భవిరి శంకర్ నాథ్, ట్రెజరర్ కొండపల్లి రామ్ బాలాజీలకు అందించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ చేస్తున్న సేవలను కొనియాడారు. రాబోయే కాలంలో బిఓబి తరుపున మరింత సహకారం అందిస్తామన్నారు.



రాయల్ బాక్స్ ఒరిజినల్ మ్యూజిక్ వీడియో విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ మ్యూజిక్ సంస్థ రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ నాలుగు ఒరిజినల్ మ్యూజిక్ వీడియోలను విడుదల చేసినట్లు సంస్థ ప్రతినిధి ఎం.ఎస్. పవన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయల్ స్టాగ్ సంస్థ సరికొత్త సంగీత శైలిని అందించేందుకు సిద్ధమైందని తెలిపారు. ఇందులో బాలీవుడ్ మెలోడీ హిప్ హాప్ గల్లీని శ్రోతలకు అందిస్తుందన్నారు. లివింగ్ ఇట్ లార్జ్ పేరుతో వివిధ ప్రాంతాలలో మ్యూజిక్ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ సంగీతానికి ఎంతో మందిని ఆకట్టుకుంటుందని తెలిపారు. సంగీత ప్రియులను ప్రత్యేకమైన అన్‌గ్రౌండ్ అనుభవాలతో ఆకట్టుకుంటున్నట్లు పేర్కొన్నారు. రానున్న కాలంలో మరిన్ని మ్యూజిక్ వీడియోలను సంస్థ అందించనుందని తెలిపారు.

నైపుణ్య ఆటలుగా పోకర్, రమ్మీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పోకర్, రమ్మీ నైపుణ్యానికి సంబంధించిన ఆటలు అని ఐఐటి డిల్లీ ప్రొఫెసర్ తపన్ కె.గాంధీ, ఆర్టిపిషియల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన అధ్యయనంలో తెలియచేశారని నిర్వాహకులు ఎం.కుమారన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన పలు అధ్యయ నాలలో వివరాలను కూలంకుషంగా తెలియచే శారన్నారు. నైపుణ్యం పెంచుకునే ఆటులగా పేర్కొన్నారని తెలిపారు. రానన్న కాలంలో వీటి ద్వారా చక్కటి నైపుణ్యత పెరుగుతుందని కూడా తెలియచేశారని తెలిపారు.

డిజిటల్ వ్యవస్థపై అమెజాన్ కార్యక్రమాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, ఎగుమతుల వృద్ధికి అమెజాన్ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుందని సంస్థ ఎమర్జింగ్ మార్కెట్స్ ఇన్‌ఛార్జి అమిత్ అగర్వాల్ తెలిపారు. నగరంలోని అమెజాన్ స్టోర్ వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డిజిటల్ ఇండియా కోసం అనేక కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు డిజిటల్ చేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో తెలియచేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వివిధ రంగాలలో నిపుణులైన వారి వద్ద నుండి తగిన సూచనలు తీసుకోవడంతో పాటు సంస్థ అభివృ ద్ధికి డిజిటల్ చేసేందుకు ఎటువంటి ఆలోచనలు పాటించాలనే దానిపై సంస్థ సిబ్బందికి తెలియచేస్తున్నామని తెలిపారు.

వర్షపునీరు బయటకు పంపాలని స్పందనలో అర్జీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో 22వ వార్డులో ఇళ్ళ మధ్యలో నిలిచిన వర్షపు నీరు వెంటనే బయటికి పంపాలని దీని వల్ల పిల్లలు పెద్దలు బయటకు రావాలంటే భయమేస్తుందని, మురుగు నీళ్ళలో పురుగులు చేరి దుర్వాసన వస్తుందని, రోగాల బారిన పడుతున్నట్లుగా కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న స్పందనలో బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కొండపల్లి టౌన్ కార్యదర్శి ఎం.మహేష్, 22వ వార్డు స్థానికులు పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పేదలకు తెలుగుదేశం ఆధ్వర్యంలో మొబైల్ వ్యాన్ ద్వారా అన్నదానం నిర్వహించారు. టీడీపీ సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) సౌజన్యంతో, తెలుగుదేశం నాయకులు బుద్ధా వెంకన్న, నాగుల్ మీరా ఆధ్వర్యంలో కేశినేని ఫౌండేషన్ వారిచే నడపబడుతున్న మొబైల్ అన్న క్యాంటీన్ సోమవారం 37వ డివిజన్‌లోని సామారంగ్ చౌక్ వద్ద ప్రారంభించి పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర మహిళా నాయకురాలు తుపాకుల రమణమ్మ, తెలుగుదేశం నాయకులు కొప్పుల గంగాధర్ రెడ్డి, పేరం సత్యనారాయణ, మురుగుర్తి ఈశ్వర్, చీపుళ్ల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : దాములూరు గ్రామ మాజీ సర్పంచ్ నడకుదుటి పోతురాజు సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతిచెందగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా జంపాల సీతారామయ్య మాట్లాడుతూ దాములూరు గ్రామ మాజీ సర్పంచి పోతురాజు మరణం తెలుగుదేశం పార్టీకి గ్రామ ప్రజలకు చాలా బాధాకరమన్నారు.

ఇంజినీరింగ్ విద్యతో ఉపాధి అవకాశాలు

విద్యార్థికి మొమెంటో ఇస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసిన వారికి మంచి ఉపాధి అవకాశాలున్నాయని, ప్రతి ఒక్కరూ ఉన్నతాశయంతో కోర్సు పూర్తి చేయాలని సౌత్ ఇండియా సెంటమ్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ ఎం.ఇమ్మానుయేల్ అన్నారు. నున్న వికాస్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం సోమవారం ఉదయం కళాశాల ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పాల్గొన్న ఇమ్మానుయేల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదవు పట్ల అంకితభావం, ప్రణాళిక, పట్టుదల ఉండాలన్నారు. ఇంజనీరింగ్ విద్యలోకి అడుగుపెట్టగానే తొలి రోజు నుండి ఆయశం కోసం కృషి చేయాలని తప్పకుండా ఇంజనీరింగ్‌లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించగలుతారని తెలిపారు. అలాగే విద్యార్థులు చదువతో పాటు ఇతర రంగాలపై కూడా ఆసక్తి పెంచుకోవాలన్నారు. కళాశాల చైర్మన్ నరెడ్ల నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లిడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. కళాశాల విద్యా సలహా దారులు నరెడ్ల కీర్తి మాట్లాడుతూ విద్యార్థులు తమ మొదటి సంవత్సరం నుండే తమ భవిష్యత్తు ప్రణాళికలను నిర్ధేశించుకుని దానికి అనుగుణంగా కృషి చేయాలన్నారు. కళాశాల వైస్ చైర్మన్ నరెడ్ల సత్యనారాయణ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.రెడ్డి, డాక్టర్ ఫి.శ్రీనివాస్, కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్.కిషోర్ బాబు తదితరులుప ఆల్గొన్నారు.

ఎంఎల్‌సి అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - కంచికచర్ల : ఉమ్మడి కష్ణాజిల్లా శాసన మండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ జన్మదిన వేడుకలు వైసిపి ఆధ్వ ర్యంలో సోమవారం కంచికచర్లలో ఘనంగా నిర్వహించారు. పట్టణ వైసిపి అధ్యక్షుడు, గ్రామ ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా జాతీయ రహదారి పక్కన 40 అడుగుల భారీ కటౌట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సోమవారం రాత్రి కటౌట్ వద్ద పెద్ద ఎత్తున బాణసంచా సంచా కాల్చారు. అరుణ్ కుమార్ జన్మదిన కేక్ కటింగ్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కాలవ పెదబాబు, ఎంపిటిసిలు మాడుగుల మధు పాల్గొన్నారు, స్థానిక మహిళా చేయూత మార్పులో వెలుగు ఏటిఎం భాస్కరరావు ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు కేక్ కట్ చేశారు. పరిటాల కీసర, పెండ్యాల, తదితరుల గ్రామాల్లో ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

7న చిన్నారులకు వేషధారణ పోటీలు

కోఆర్డినేటర్ కాకు మల్లికార్జున యాదవ్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : శ్రీ కష్ణాష్టమి సందర్భంగా ఈనెల 7న తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి శ్రీకష్ణ వేషధారణ పోటీలు నిర్వహిస్తున్నట్లు శ్రీకష్ణ వేషధారణ పోటీల కార్యక్రమాల కోఆర్డినేటర్ కాకు మల్లికార్జున యాదవ్ తెలిపారు. సోమవారం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ సమీపంలోని ఒక హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీకష్ణ వేషధారణ పోటీల కార్యక్రమాల వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా కాకు మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు రామ చంద్రయ్య యాదవ్ ఆదేశాల మేరకు తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శ్రీకష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి విభాగం 5 సంవత్సరాలలోపు చిన్నారులకు. మొదటి బహుమతి 1,01,116, రెండవ బహుమతి 50,116, మూడవ బహుమతి 25,116, ప్రోత్సాహక బహుమతులుగా18 మందికి 5,116 రూపాయలు అందజేస్తామని వివరించారు. రెండవ విభాగం ఐదు సంవత్సరాల నుండి 12 సంవత్సరాల వయసు కలిగిన వారికి మొదటి బహుమతి 1,01,116, రెండవ బహుమతి 50,116, మూడవ బహుమతి 25,116 ప్రోత్సాహక బహుమతిగా 18 మందికి 5,116 గాను పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక సర్టిఫికెట్‌తో పాటు కామదేనువు మెమొంటో ఇవ్వడం జరుగుతుందన్నారు. పోటీలలో పాల్గొనే చిన్నారులందరూ వేషధారణతో రావాలని, అలాగే వయసు ధ్రువీకరణ పత్రం కూడా తీసుకురావాలని వారు సూచించారు. పోటీలలో పాల్గొనే చిన్నారులు తమ పేర్లను ఈ నంబర్‌లకు 9948164675. లేదా 9396878456 కు ఫోన్‌చేసి తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోగలరని సూచించారు. విలేకరుల సమావేశంలో కమిటీ ప్రతినిధులు డిపి.యాదవ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

'నీట్'లో 'శ్రీ గోసలైట్స్' ప్రతిభ

కోచింగులో నెంబర్ వన్

ప్రజాశక్తి విజయవాడ అర్బన్ : మారిన తరానికి అనుగుణంగా మార్పులు చేసి మెడికల్‌లో ప్రతి ఒక్కరికీ సీటు సాధించాలనే ఉద్దేసంతో శ్రీ గోసలైట్స్ మెడికల్ అకాడమీ స్థాపించినట్లు సంస్థ చైర్మన్ నరేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి క్లాస్ రూమ్‌ను డిజిటలైజ్ చేసి, స్మార్ట్ బోర్డు ద్వారా బోధన కొనసాగిస్తూ, ఇరు తెలుగు రాష్ట్రాల్లో నూరు శాతం డిజిటలైజ్ చెయ్యబడిన ఏకైక విద్యాసంస్థగా పేరుగాంచిన సంస్థ శ్రీ గోసలైట్స్.అన్నారు. గత 7 ఏళ్లలో 7 వేలకు పైగా మెడికల్ సీట్లు సాధించిన నార్త్ ఇండియన్ జీనియస్ టీమ్ తో కలిసి శ్రీ గోసలైట్స్‌ను ప్రారంభించామని అన్నారు. మీ అందరికీ ఉన్న నమ్మకమే మా విద్యా సంస్థకు పునాది అని,. స్థాపించిన తొలి ఏడాదిలో నీట్ 2021లో 724 మెడికల్ సీట్లు, రెండవ ఏడాది నీట్ 2022లో 1013 మెడికల్ సీట్లు సాధించడమే కాకుండా, ఈ ఏడాది నీట్-2023లో 1450 పైగా సీట్లు (నీట్-2022 కటాఫ్ ప్రకారంఅంచనా) సాధిస్తామని సగర్వంగా చెప్తామన్నారు.

ఆలిండియా టాప్ ర్యాంకులతో అత్యద్భుతాలు సష్టించిన శ్రీ గోస లైట్స్

నీట్-2023లో ఆలిండియా జనరల్ ఇడబ్ల్యుఎస్ ఫస్ట్ ర్యాంక్, ఎపి లో సెకండ్ రాంక్, తెలుగు రాష్ట్రాల్లో మూడో ర్యాంక్ సాధించామన్నారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 25వ, 61వ ర్యాంకులతో పాటు, 1,000 లోపు 22 ఆలిండియా ర్యాంకులు సాధించిన ఘనత గోసలైట్స్ సొంతం. అన్నారు. వందల కొద్దీ బ్రాంచీలు లేకుండా, వేల సంఖ్యలో విద్యార్థులు లేకుండా,8, 9, 10 తరగతుల నుంచే ఫౌండేషన్ కోర్సులు నిర్వహించకుండా, కేవలం రెండేళ్ల ఇంటర్మీడియట్ కోర్సుతో, విజయవాడలో ఉన్న ఒకే ఒక్క బ్రాంచితో, దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ మిడిల్ కాలేజీల్లో అత్యధికంగా మెడికల్ సీట్లు సాధించిన మరో ఘనత శ్రీ గోసలైట్స్ సొంతం. అని అన్నారు. స్థాపించిన తొలి ఏడాదిలో నీట్-2021లో 724, నీటి-2022లో 1,013 మెడికల్ సీట్లు సాధించి నట్లు తెలిపారు., ఈ ఏడాది నీట్-2023లో 1450 పైగా సీట్లు (నీట్-2022 కటాఫ్ ప్రకారం అంచనా) సాధించబోతూ మరో రికార్డుకు శ్రీకారం చుట్టిన ఘనత శ్రీ గోసలైట్స్ సొంతమని తెలిపారు.

ముచ్చటగా మూడో ఏడాది సైతం రికార్డు ఫలితాలు

నీట్ 2023లో 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 398 మంది 520 పైగా మార్కులు 806 మంది, 500 పైగా మార్కులు 983 మంది, 480 పైగా మార్కులు 1122 మంది, 450 పైగా మార్కులు 1464 మంది, 420 పైగా మార్కులు 1464 మంది, 400 పైగా మార్కులు 1890 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు.

మలాథియాన్ స్ప్రే, ఫాగింగ్ చేస్తున్న దశ్యాలు

ప్రజాశక్తి వార్తకు స్పందన

దోమల నివారణకు ఫాగింగ్

ప్రజాశక్తి- నందిగామ : అనాసాగరంలో పారిశు ధ్యం అధ్వానం ప్రజాశక్తి కథనంకు మున్సిపల్ అధికారులు స్పందించారు. సోమవారం అనాసాగరం 1వ వార్డు, 20వ వార్డులలో దోమలు వద్ధి చెందకుండా ఫాగింగ్, మలాథియాన్ స్ప్రే చేశారు. నందిగామ ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ గురునాదం ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు శానిటేషన్, ఫాగింగ్ చేసి పారిశుధ్యం మెరుగుపర్చారు.

ఆర్థిక సాయం చేస్తున్న ట్రావెల్స్ సభ్యులు

జ్యోతి కార్ ట్రావెల్స్ అండ్ క్యాబ్ ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : డ్రైవర్‌గా జీవనం సాగిస్తూ మృతిచెందిన సింగ్‌నగర్‌కు చెందిన తుపిల్లి విజయ్‌కుమార్ అలియాస్ కిట్టు కుటుంబానికి జ్యోతి కార్ ట్రావెల్స్ అండ్ క్యాబ్ ఓనర్ ప్రదీప్ వారి గ్రూప్ సభ్యుల ద్వారా రూ.15,400 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి అందజేసిన వారిలో ప్రదీప్, కిషోర్, ధీరజ్, అజయ్, చేతులు మీదగా విజయ్ కుమార్ ఉన్నారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ఘనంగా గురుపూజోత్సవం

ప్రజాశక్తి-గంపలగూడెం : మండలంలో వాసవీడు ప్రగతి విద్యాలయంలో సోమవారం ఘనంగా గురుపూజోత్సవం జరిగింది. మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు నిర్వహించిన కార్యక్రమంలో ఎంఇఒ టివిడిఎల్ నరసింహారావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రతి పాఠశాల నుండి ఒక ఉపాధ్యాయుని ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసి సత్కరించారు. నిర్వాహకులు వెదురు వెంకటరెడ్డి, చెరుకూరి కష్ణారావులతో పాటు అన్ని పాఠశాలల కరస్పాండెంట్స్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.